People's voice
www.aakshitha.com
# అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com








akshithanews akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 27 | ఆదివారం 27, అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00




# సన్నాలకు రూ.500 బోనస్

- ధాన్యం సేకరణ కేంద్రాల ఏర్పాటు
- మెట్రో మార్గాల విస్తరణకు ఆమోదం
- ఉద్యోగులకు రెండు డిఎల చెల్లింపు
- ములుగులో గిరిజన వర్సిటీకి 211 ఎకరాల భూమి
- గోషామహల్‌లో ఉస్మానియా నిర్మాణం
- పలు నిర్ణయాలకు కేబినేట్ ఆమోదం

రాష్ట్రంలో రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సన్న వడ్లకు రూ.500 బోనస్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ధాన్యం సేకరణకేంద్రాల ఏర్పాటకు మంత్రిమండలి ఆమోదించింది. అలాగే మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టులకు కూడా కేబినేట్ ఆమోదం తెలిపింది. నాగోల్, ఎల్‌బి ఆనగర్, హయత్‌నగర్,శంషాబాద్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎన్నికల హామీలు సహా మేనిఫెస్టోపై చర్చించింది.

వార్త 2లో






# దండుపాళ్యం బ్యాచ్‌లా బిఆర్ఎస్ సోషల్ మీడియా

- కేటీఆర్, హరీష్ రావులకు మతి భ్రమించింది
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆగ్రహం

వివరాలు 2లో



# విద్యార్థులకు షూస్ పంపిణీ

- కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అందచేత
- విద్యార్థులు కష్టపడి చదువుకోవాలన్న మంత్రి పొన్నం



# చేయూత పెన్షన్‌దారులను ఏకీకృతం చేస్తా

## మందకృష్ణ మాదిగ హెచ్చరిక

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

చేయూత పింఛన్‌దారులందరినీ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఏకీకృతం చేసేందుకు ప్రయత్నం చేస్తోందని ఆ సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారు. చేయూత పింఛన్ తీసుకునే వారిని రేవంత్ ప్రభుత్వం నట్టేట ముంచిందని విమర్శించారు. వీరితో కలిసి బలమైన ఉద్యమం చేపడతామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నమ్మిన పింఛన్‌దారులు కాంగ్రెస్‌ను గెలిపించారని చెప్పారు. 10 నెలలు అయినా.. ఎందుకు పెంచి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 'ఏపీలో ఏప్రిల్ నెలలో మేం చంద్రబాబుకు వినతి పత్రం ఇచ్చాం. దివ్యాంగులకు రూ.6 వేలు పింఛన్ ఇవ్వాలని కోరాం. ఆయన జూన్‌లో అధికారంలోకి రాగానే ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలవి ఇచ్చారు. ఏపీలో కండరాల క్షీణత ఉన్నవాళ్లకు రూ.15 వేల పింఛన్లు ఇస్తున్నారు. రేవంత్ కంటే చంద్రబాబు చాలా నయం. తెలంగాణలో వచ్చే నెల మొదటి వారంలో గడిచిన 10 నెలల బకాయిలతో పాటు నవంబర్ పింఛన్ ఇవ్వాలి. లేదంటే ఉద్యమం తప్పదు. నవంబర్ 1 నుంచి 16 వరకు ప్రతిరోజు రెండు జిల్లాల్లో చేయూత పింఛన్ లబ్దిదారులకు చైతన్య సభలు నిర్వహిస్తాం. అప్పటికీ ఇవ్వకుంటే నవంబర్ 26న చలో హైదరాబాద్‌కు పిలుపునిస్తాం 26న వికలాంగుల మహా గర్జన పేరిట వేలాది మందితో ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేపడతాం.

## ఒకే పోలీస్ విధానంకై

# రోడ్డెక్కి నిరసన

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఒకే పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెటాలియన్ పోలీసులు ఆందోళనకు దిగారు. నిరసన కార్యక్రమాల్లో కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. వరంగల్ జిల్లాలోని మామునూరులో 4వ బెటాలియన్ కానిస్టేబుళ్లు ఆందోళన చేపట్టారు. మామునూరు బెటాలియన్ కమాండెంట్ ఆఫీస్ వద్ద బైఠాయించి నిరసనకు దిగారు. ఆందోళనల నేపథ్యంలో నల్గొండ గ్రామీణ ఎస్ఐ సైదాబాబుకు నిరసన సెగ తగిలింది. ఎస్ఐ గోబ్యాక్ అంటూ 12వ బెటాలియన్ కానిస్టేబుళ్లు నినాదాలు చేశారు. పోలీసుల కుటుంబసభ్యులపై సైదాబాబు దురుసుగా ప్రవర్తించారని నిరసనకు దిగారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు నిరసనకు దిగారు. సాగర్ రోడ్డుపై ధర్నా చేపట్టారు.




# కమీషన్లకే కాళేశ్వరం



- అన్నికేసులపైనా విచారణ సాగుతున్నాయి
- అవినీతి నేతలను ఎవ్వరినీ వదిలే ప్రసక్తి లేదు
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంది
- కేబినేట్ విస్తరణ అధిష్టానం, సిఎం చూస్తారు
- త్వరలోనే పార్టీ పునర్వవస్థీకరణ చేపడతాం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్

మిగతా 2లో



# ఇందిరమ్మ లబ్ధిదారుల కోసం ప్రత్యేక యాప్

మిగతా 2లో

# మద్దతుకే దిక్కులేదు బోనస్ ఇంకెక్కడ! కేటీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో తెల్ల బంగారం తెల్లబోతోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పత్తి కొనుగోళ్ల తీరుపై ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. బోనస్ దేవుడెరుగు.. మద్దతు ధరకే దిక్కు లేదని ఎద్దేవా చేశారు. దళారుల చేతిలో పత్తి రైతులు చిత్తవుతున్నారని పేర్కొన్నారు. కొర్రీలతో సీసీఐ పత్తి కొనుగోళ్లు నిలిపేసిందని చెప్పారు. రైతు ఆగమవుతుంటే ప్రభుత్వం పత్తా లేదన్నారు. పత్తి కొనుగోళ్ల అంశంలో ప్రభుత్వ చొరవ లేదని వ్యాఖ్యానించారు. రైతు డిక్లరేషన్ బోగస్.. కర్షక ద్రోహి కాంగ్రెస్ అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



మిగతా 2లో



# మూసీ బ్యూటిఫికేషన్ కల్ల

- డబ్బుల కోసమే రేవంత్ యత్నం
- మరోమారు ఈటెల విమర్శలు

# దండుపాళ్యం బ్యాచ్‌లా బిఆర్ఎస్ సోషల్ మీడియా

### కేటీఆర్, హరీష్ రావులకు మతి భ్రమించింది

### టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బిఆర్ఎస్ సోషల్ మీడియా దండుపాళ్యం బ్యాచ్‌లా మారిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై తప్పుడు ప్రచారం చేసిన వాళ్లను వదిలిపెట్టనని హెచ్చరించారు. తాను కలెక్టర్‌ను తిట్టినట్టు వీడియో క్రియేట్ చేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తనపై ట్రోల్ చేసేవాళ్లు దొరికితే బట్టలూడదీసి కొడతానని జగ్గారెడ్డి వార్నింగ్ ఇచ్చారు. బిఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావులపై జగ్గారెడ్డి విరుచుకు పడ్డారు. వారిద్దరికీ మతిభ్రమించిందని దుయ్యబట్టారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. అధికారం లేక కెటిఆర్, హరీశ్ రావు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారని ఫైరయ్యారు. ఇక, మహిళా కలెక్టర్‌పై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఓ కలెక్టర్‌కు తాను ఫోన్ చేస్తే ఎత్తలేదని, దీంతో తనకు కోపం వచ్చి తిట్టానంటూ బహిరంగంగానే చెప్పారు. కలెక్టర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. దీనిపై జగ్గారెడ్డి మరోసారి స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత కలెక్టర్‌ను ఉద్దేశించి కాదని.. గత ప్రభుత్వ హయాంలో కలెక్టర్లపై వ్యాఖ్యలు చేసినట్లు ఆయన వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో ఇద్దరు కలెక్టర్‌లకు పది సార్లు ఫోన్ చేసినా ఎత్తలేదు.. వాళ్ళని తిట్టాను.. తప్పేంటి. నేను తిట్టింది గత ప్రభుత్వంలో... ఇప్పుడు కాదు' అంటూ వివరణ ఇచ్చారు. అలాగే.. బీఆర్ఎస్ సోషల్ మీడియాపైనా జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ సోషల్ మీడియా దండుపాళ్యం ముఠాలాగా తయారైందంటూ విరుచుకుపడ్డారు. అధికారం కోల్పోవడంతో కేటీఆర్, హరీష్ రావుకు పిచ్చిపట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా చర్యలతో కేటీఆర్, హరీష్ రావులు తిట్లు తింటున్నారన్నారు. అమెరికా, సింగపూర్‌ల నుంచి సోషల్ మీడియా నడపడం కాదని... దమ్ముంటే ధైర్యంగా ముందుకు రావాలన్నారు. సోషల్ మీడియా నడిపేది ఎవడో తెలిస్తే ఖైరతాబాద్ సెంటర్లో బట్టిలిప్పి కొడతా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలపై పోరాడితే తప్పులేదని.. కానీ వ్యక్తిగత అంశాలపై బీఆర్ఎస్ సోషల్ మీడియా ట్రోల్ చేస్తోందన్నారు. సీఎం వ్యాఖ్యలు అననివి అన్నట్టుగా ప్రచారం చేస్తున్నారన్నారు. ఈరోజు వార్నింగ్ ఇస్తున్నా తేడా వస్తే తాట తీస్తా. రేవంత్ రెడ్డి, జగ్గారెడ్డి ఫైటర్స్.. బీఆర్ఎస్ నేతలు ఇలానే వ్యవహరిస్తే మా సోషల్ మీడియాను రంగంలోకి దింపుతాం. కేటీఆర్ డబుల్ లచ్చా. చిట్టి నాయుడు కాదు... రేవంత్ రెడ్డి గట్టి రెడ్డి. రేవంత్ రెడ్డి తన ఛాంబర్లో తొడగొడితే కేటీఆర్‌కు కాళ్ళు వణుకుతాయి. జగ్గారెడ్డి మాటే శాసనం అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తనకు కోపం వస్తే ఇలాగే ఉంటుందని అన్నారు.

# విద్యార్థులకు షూస్ పంపిణీ

### కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అందచేత

### విద్యార్థులు కష్టపడి చదువుకోవాలన్న మంత్రి పొన్నం

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలోని మోడల్ పాఠశాలల్లో 11 ఏళ్ల తర్వాత 19 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు, 35 వేల మందికి బదిలీలు చేపట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో కలెక్టర్ పమేల సత్పతితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. అనంతరం గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థుల రోల్ ప్లేను అధికారులతో కలిసి మంత్రి పొన్నం వీక్షించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లాలో 23,000 మంది విద్యార్థులకు కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద షూస్ పంపిణీ చేశామన్నారు. రాష్ట్రంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద 25వేల పాఠశాలల్లో రూ.11 వేల కోట్లతో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. శానిటైజేషన్ సిబ్బంది కోసం నిధులు, ఉచిత విద్యుత్, తాగునీటితోపాటు అన్ని గురుకులాలకు అ÷-దదెలు చెల్లించామన్నారు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 14 భాషల్లో మాట్లాడేవారని గుర్తు చేశారు. విద్యార్థులు కూడా ఇంగ్లీష్, హిందీ ఇతర భాషలు నేర్చుకొని, కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉన్నత శిఖరాలకు అదిరోహించాలంటే విద్యార్థులు కష్టపడాలని సూచించారు. విద్యార్థులకు ఏమైనా ఇబ్బంది ఉంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు పొన్నం. కలెక్టర్ చొరవతో సీఎస్ ఆర్ ఫండ్‌తో షూస్ పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో 1098 మంది విద్యార్థులకు షూస్ పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్ జిల్లాలో 23 వేల మంది విద్యార్థులకు షూస్ పంపిణీ చేస్తామన్నారు.

# ఇందిరమ్మ లబ్దిదారుల కోసం ప్రత్యేక యాప్

### యాప్ ద్వారా అర్హులను ఎంపిక చేస్తామన్న పొంగులేటి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్‌ను రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. లబ్దిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పరిశీలించారు. ఈ యాప్‌లో ఒకటి రెండు మార్పు చేర్పులను మంత్రి సూచించారు. ఆయన సూచనల మేరకు మార్పులు చేసి వచ్చే వారంలో యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొద్దిరోజుల్లోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తాం. ఇందుకు చేయాల్సిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని యాప్‌లో తెలుగు వెర్షన్ ఉండేలా చూడాలని సూచించా. లబ్దిదారుల ఎంపిక నుంచి ఇళ్ల కేటాయింపు వరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతవరకు వినియోగించుకోవాలి. పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలని ఆదేశించారు.

# మూసీ బ్యూటిఫికేషన్ కల్ల

### డబ్బుల కోసమే రేవంత్ యత్నం

### మరోమారు ఈటెల విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సీఎం రేవంత్ రెడ్డి మూసీ బ్యూటిఫికేషన్ చేస్తాననేది కేవలం డబ్బు సంచులు నింపుకోవడానికేనని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ మరోమారు ఆరోపించారు. ఇప్పటివరకు నిర్మించిన మురుగు శుద్ధి కేంద్రాలు(ఎస్టీపీ)లను ప్రారంభించే తెలివి సీఎంకు లేదని దుయ్యబట్టారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని టీకేఆర్ కాలనీలో మూసీ పరివాహక ప్రాంతాన్ని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి పరిశీలించారు. ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్న ఈటల.. ప్రజల దృష్టి మళ్లించేందుకే హైడ్రా, మూసీ పేరుతో కొత్త నాటకాలకు తెర లేపారన్నారు. పేదలకు అన్యాయం చేసి పెట్టుబడిదారులకు వత్తాసు పలకడం సీఎం రేవంత్ రెడ్డికే చెల్లిందని ఎద్దేవా చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ నిజస్వరూపం తెలిసేందుకు ఆరేళ్లు పడితే.., రేవంత్ దుర్బుద్ధి ఆరు నెలల్లోనే బయట పడిందన్నారు. ఇష్టారీతిన వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పాలనకు మంచి రోజులు ముగిశాయన్నారు. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదన్నారు. మూసీలో విషపదార్థాలు, రసాయనాలు చేరకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కమీషన్లకే కాళేశ్వరం

### అన్నికేసులపైనా విచారణ సాగుతున్నాయి

### అవినీతి నేతలను ఎవ్వరినీ వదిలే ప్రసక్తి లేదు

### కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంది

### కేబినేట్ విస్తరణ అధిష్ఠానం, సిఎం చూస్తారు

### త్వరలోనే పార్టీ పునర్వ్యవస్థీకరణ చేపడతాం

### మీడియాతో ఇష్టాగోష్టిలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్





**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మించారని ప్రపంచానికంతా తెలిసిందని, అందుకే కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్యలకు సర్వత్రా డిమాండ్ పెరుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అవినీతి పరులను ప్రభుత్వం వదలబోదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్ల కోసం కాళేశ్వరం డిజైన్ మార్చి వ్యయం పెంచారని ఆరోపించారు. కమిషన్ల కోసం కాళేశ్వరం కట్టారని.. ప్రజాధనం దుర్వినియోగం చేశారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన అవకతవకలపై కమిషన్ విచారణ జరపుతోందని.. కాళేశ్వరం వాస్తవాలు బయటకు రావాలని అన్నారు. అన్యాయంగా ప్రభుత్వం ఎవరిపైన కేసులు పెట్టదని.. అదే విధంగా తప్పు చేసిన ఎవరినీ వదలదని హెచ్చరించారు. రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన కేబినెట్ విస్తరణపై గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. శనివారం మీడియా ప్రతినిధులతో ఇష్టగోష్టిగా మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణ ఏఐసీసీ, ముఖ్యమంత్రి కనుసన్నలలో జరుగుతుందని.. తాను పార్టీ వ్యవహారాలు మాత్రమే చూస్తున్నానని అన్నారు. కేబినెట్ విస్తరణ పార్టీ హై కమాండ్ చూసుకుంటుందని స్పష్టం చేశారు. త్వరలో పీసీసీ నూతన కార్యవర్గ నియామకం ఉంటుందని.. డీసీసీలుగా ఎమ్మెల్యేలతో పాటు సమర్థులకు కార్యవర్గంలో స్థానం ఉంటుందని అన్నారు. ఇతర పార్టీల నాయకుల చేరికలతో కొన్ని సమస్యలు తలెత్తాయని.. పాత కొత్త నేతలను సమన్వయం చేసుకోవాల్సి ఉందని అన్నారు. జీవన్ రెడ్డి సన్నిహితుడు మరణంతో మనస్తాపానికి లోనయ్యారని.. బాధతో ఆయన లేఖ రాశారన్నారు. జీవన్ రెడ్డి పార్టీలో సీనియర్ నాయకుడని.. ఆయనకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాష్ట్రంలో పొలిటికల్ బాంబు పేలుతాయంటూ మంత్రి పొంగులేటి చేసిన కామెంట్స్ స్పందిస్తూ.. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారి గురించే పొంగులేటి మాట్లాడారని భావిస్తున్నానని అన్నారు. అక్కినేని ఫ్యామిలీ, సమంతపై కొండా సురేఖ మాటలను పార్టీ పరంగా సమర్థించమన్నారు. వెంటనే కొండా సురేఖ తన మాటలు ఉపసంహరించు కున్నారని గుర్తు చేశారు. రానున్న డిసెంబర్ నెలలో కొన్ని శుభవార్తలు వింటారని మహేష్ గౌడ్ అన్నారు. మరోవైపు.. 2029 ఎన్నికలు మాకు ఫైనల్ అని.. రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి ఉంటుందని తెలిపారు. బీసీ విషయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొంత డివియేట్ అవుతున్నారని.. ఆయనతో నేను, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్ చార్జ్ దీపదాస్ మున్సి మాట్లాడామని.. అన్ని సర్దుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ కులగణనపై నవంబర్‌లో సమావేశాన్ని నిర్వహించాలని అనుకుంటున్నామని.. ఆ సమావేశానికి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను ఆహ్వానించామని తెలిపారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారని కుమార్ గౌడ్ అన్నారు. వారు చేసిన తప్పులకు కేసీఆర్, కేటీఆర్‌లను రెండు, మూడేళ్లుకాదని.. పదేళ్ల జైలు శిక్ష కూడా తక్కువేనని అన్నారు. అలాగే విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఇప్పుడు చాలా తక్కువధరకే విద్యుత్ దొరుకుతుందని స్పష్టం చేశారు. విద్యుత్ చార్జీల పెంపు ఆలోచన లేదని అన్నారు. కేసీఆర్‌కు ఉన్న ఆర్థిక వెసులుబాటు తమకు లేదని చెప్పారు. తెలంగాణ ఏర్పడ్డప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉంది, కానీ పదేళ్లలో రూ.8లక్షల కోట్లు కేసీఆర్ తెలంగాణపై అప్పు చేశారని విమర్శించారు. ఏ పథకాన్ని ఆపలేదు. త్వరలోనే పథకాలను గ్రౌండ్ చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లలో విడుతాల వారిగా చేసిన దానికంటే తాము రుణమాఫీ చేసిన మొత్తం ఎక్కువేనని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, కేసీఆర్ చేసిన అప్పులను ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం, పథకాలను ఎగ్గొట్టాలనే ఆలోచన లేదని చెప్పారు. హైడ్రాలో ఒక్కటే పేదల ఇల్లు కూలిందని చెప్పారు. సోషల్ మీడియాలో అనైతికంగా ప్రచారం చేస్తున్నారు. విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెడుతూ పట్టుకుందమంటే పట్టుకునే వీలు లేకుండా విదేశాల్లో ఉంటూ నడుపుతున్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో యథేచ్ఛగా చెరువుల కబ్జా జరిగింది. వయనాడులో జరిగిన విధ్వంసం తెలంగాణలో జరగకూడదనే యుద్ధప్రాతిపదికన మూసీ ప్రక్షాళన చేపట్టాంమని వివరించారు. విడతల వారిగానే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. హైడ్రాతో పేదవారికి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటాం. హైడ్రా, మూసీపై రివ్యూ చేస్తున్నాం. పేద, మధ్యతరగతి వారికి అన్యాయం కలగకుండా చర్యలు ఉంటాయని అన్నారు. జీవో నెంబర్ 29పై ఎవరికి నష్టం జరుగదని అధికారులు చెప్పారు. మెరిట్ లిస్ట్‌లో ఎవరికి అన్యాయం జరగడం లేదు. జీవో నెంబర్ 29పై ఎవరు ఆందోళన చేశారో, ఎందుకు చేశారో తెలియడం లేదన్నారు. నెలలు అవుతుంది, ప్రతిపక్ష నేత ఎక్కడికి పోయాడు. ప్రజల సమస్యలపై కేసీఆర్ ఎందుకు బయటకు రావడం లేదు. కేసీఆర్‌కు ప్రజలు ప్రతిపక్ష నేత హోదా ఇస్తే ఆయన చేస్తున్నది ఏంటని అన్నారు. సీఎం తమ్ముడు తిరుపతి రెడ్డి ఆయన ఇల్లును కూల్చామనే చెప్పారు, కానీ కోర్టు డైరెక్షన్ వల్లే కూల్చలేదు. ప్రభుత్వానికి ఎవరైనా విరాళాలు ఇవ్వొచ్చు, అదాని ఇచ్చారు అంతే. ప్రతిపక్షాల రాద్ధాంతంతో ప్రజలు ఆందోళనలో ఉన్నారు, అంతే తప్ప భవిష్యత్ తరాలకోసమే హైడ్రా, మూసీ ప్రక్షాళన అని వివరించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రభావం ఉండదు. బీఅర్ఎస్‌లో ఏముందని చేరతారు. కేసీఆర్ కనబడటం లేదు, ఎవరిని చూసి బీఆర్ఎస్‌లో చేరతారు. ఏ కేసును నీరుగార్చే ప్రయత్నం చేయడం లేదు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, భూ ఆక్రమణలు ఇలా అన్ని కేసుల విచారణ ఉంటుంది, ఫోన్ ట్యాపింగ్ పెద్ద వ్యవహారం. కేంద్రాచట్టలు వర్తిస్తాయి. కేసీఆర్ చేసినట్లు మేము మోసం చేయమనే క్లారిటీతో ప్రజలున్నారు. పార్టీలో ఉన్న నేతలను కాపాడుకునేందుకే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారని కొందరు చెప్పుకుంటున్నారు. త్వరలోనే మరిన్ని చేరికలు ఉంటాయి. కేటీఆర్‌తో సన్నిహితంగా ఉన్నవాళ్లే కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# సన్నాలకు రూ.500 బోనస్

### ధాన్యం సేకరణ కేంద్రాల ఏర్పాటు

### మెట్రో మార్గాల విస్తరణకు ఆమోదం

### ఉద్యోగులకు రెండు డిఎల చెల్లింపు

### ములుగులో గిరిజన వర్సిటీకి 211 ఎకరాల భూమి

### గోషామహల్‌లో ఉస్మానియా నిర్మాణం

### పలు నిర్ణయాలకు కేబినేట్ ఆమోదం



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సన్న వడ్లకు రూ.500 బోనస్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ధాన్యం సేకరణకేంద్రాల ఏర్పాటకు మంత్రిమండలి ఆమోదించింది. అలాగే మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టులకు కూడా కేబినేట్ ఆమోదం తెలిపింది. నాగోల్, ఎల్‌బి ఆనగర్, హయత్‌నగర్,శంషాబాద్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎన్నికల హామీలు సహా మేనిఫెస్టోపై చర్చించింది. ఇప్పటివరకూ వేసిన కేబినెట్ సబ్ కమిటీలు, వాటి నివేదికలపై చర్చించింది. ములుగు జిల్లాలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ వర్సిటీకి ఎకరానికి రూ.250 చొప్పున భూమిని కేటాయించాలని నిర్ణయించింది. అలాగే, మద్దూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయడానికి ఆమోదం తెలిపింది. హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధి పెంపుపైనా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రేరాలో 54 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీకి ఆదేశాలిచ్చింది. ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉస్మానియా ఆస్పత్రి పునఃనిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీపావళి పండుగ వేళ ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రెండు డీఏల విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఒక డీఏ వచ్చే నెల వేతనంతో.. మరో డీఏ మార్చిలో ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించింది. పండుగ వేళ పెండింగ్‌లో ఉన్న రెండు డీఏ విడుదలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డీఏల విడుదలతో పాటు ఈ భేటీలో కేబినెట్ మరికొన్ని కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ములుగులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీకి ఎకరా రూ.250 చొప్పున 211 ఎకరాల భూమి కేటాయింపు, ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయింపుకు మంత్రి మండలి ఒకే చెప్పింది. దీంతో పాటుగా.. ఏటూరు నాగారాన్ని రెవెన్యూ డివిజన్ చేస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. దీంతో ఏటూర్ నాగారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు బాణా సంచాలు కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. ఇదిలా వుంటే అటు, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక కొందరు కావాలనే విష ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి మండిపడ్డారు. నరెడ్కో నిర్వహిస్తోన్న ప్రాపర్టీ షోను శనివారం ఆయన సందర్శించారు. మూసీ నిర్వాసితులకు అద్భుతమైన జీవితాన్ని ఇవ్వాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. నిర్వాసితులకు వారు ఉండే చోట అద్భుతమైన టవర్స్ నిర్మించి.. వారి పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని తెలిపారు. మూసీ నిర్వాసిత మహిళలతో పాటు నగరంలోని డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. మరోవైపు, స్థిరాస్తి వ్యాపారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బ్యాంకర్లతో చర్చించి వారికి రుణాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హైడ్రాపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో ఎక్కడా మంచినీటి సమస్య రావద్దు

### స్వచ్ఛమైన మంచి నీటినే సరఫరా చేయండి

### మిషన్ భగీరథ నిర్వహణలో లోపాలు రాకూడదు

### అధికారులతో సమీక్షలో మంత్రి సీతక్క ఆదేశాలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో ఎక్కడా తాగునీటి సరఫరాలో సమస్య రానీయ కూడదని మంత్రి సీతక్క ఆదేశించారు. శుద్ధి చేసిన నీరే సరఫరా అయ్యేలా చూడాలని సూచించారు. కోట్లాదిమంది ప్రాణాలు మిషన్ భగీరథ సిబ్బంది చేతిలో ఉన్నాయని.. అందుకే అధికారులు అంతా బాధ్యతతో పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గత వేసవికాలంలో నీటి ఎద్దడి ఉన్నా ఎలాంటి సమస్య లేకుండా తాగునీటిని అందించామని స్పష్టం చేశారు. 13456 మంచినీటి సహాయకులకు శిక్షణ ఇచ్చామని గుర్తుచేశారు. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్‌ను త్వరలో అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఎర్ర మంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో జిల్లాల వారీగా అధికారులతో మంత్రి సీతక్క శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా గ్రామీణ మంచి నీటి సరఫరా వ్యవస్థ పనితీరుపై సమీక్షించారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

# ఖాకిలతో వెట్టి చాకిరి ..ఏక్ స్టేట్ ఏక్ పోలీస్ కావాలి

## మమునూర్ నాల్గవ కామాండెంట్ కార్యాలయం ముందు ధర్నా



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ లోని నాల్గవ బెటాలియన్ కమాండెంట్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కూడా పెద్ద ఎత్తున బెటాలియన్ కానిస్టేబులు వారి కుటుంబ సభ్యులందరూ కూడా రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేస్తున్నారు.వరంగల్ లోని మమునూరు నాల్గవ బెటాలియన్ కమండెంట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తూ ఎక్ స్టేట్ ఏక్ పోలీస్, ఎనిమిది గంటల పని విధానం,అలాగే ఇష్టారీతిన పనులు చేయిస్తుండడం ఇబ్బందిగా ఉన్నదనీ ఇప్పటికి చెప్పడం చూసాము ఒకే పోలీస్ విధానాన్ని ఒకే పోలీస్ వ్యవస్థని అమలు చేయాలనీ బెటాలియన్ కానిస్టేబుల్ విషయంలో విధులకు సంబంధించినటువంటి విషయంలో కూడా తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారనీ దాదాపు నెల రోజులపాటు తమ విధులు నిర్వహిస్తున్నారనీ ఇంటికి వెళ్లడానికి కూడా కనీసం ఒక్కరోజు కూడా సెలవివ్వడానికి అధికారులు మొగ్గు చూపడం లేదనీ దీనివల్ల ఇంట్లో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయనీ అటు కుటుంబ సభ్యుల్లో విభేదాలు వస్తున్నాయనీ సొంత పిల్లలకు ఏదైనా అనారోగ్యం పాలైతే మాత్రం కనీసం ఒక తండ్రిగా చూడడానికి కూడా అవకాశం లేకుండా పోతుందనీ దీంతో వారి యొక్క ప్రాణాలు పోతున్నటువంటి పరిస్థితి కనపడుతున్నట్లు కూడా పెద్ద ఎత్తున తెలంగాణ సచివాలయం ఎదుట ఏకంగా మామునూరు బెటాలియన్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులను అరెస్ట్ చేశారు.సమస్యను పరిష్కారం చేసి నిబంధన మొత్తం కూడా పూర్తిగా నిలిపివేస్తున్నామనీ ఇప్పటివరకు గతంలో ఏదైతే నిబంధనలు ఉన్నాయి అదే నిబంధనలు అమలు అవుతాయనీ కొత్త రూల్స్ నిలుపుదల చేస్తమని అటు అధికారులు ఒక పత్రిక ప్రకటన విడుదల చేసినప్పుడు కూడా ఒక సర్కిలర్ జారీ చేసేటప్పుడు కూడా ఈరోజు ఇంకా ఉధృతంగా అంత అక్కడ నిన్నటి కంటే ఎక్కడ కూడా తగ్గడం లేదు కచ్చితంగా ఒకే పోలీస్ వ్యవస్థకు రావాలనీ అభ్యర్థులు కూడా అదే విధిగా కొనసాగించాలనీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఒకే పోలీస్ వ్యవస్థని ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలంటే కూడా వారి ప్రధానమైనటువంటి దీనికి సంబంధించిన దానిపై తెలంగాణ డిజిపి జితేందర్ రెడ్డి అడిషనల్ డీజీ సైతం పని బారం తగ్గిస్తామని అలాగే పోలీసుకు బాధ్యతలు అతిక్రమించారాదని తెలిపారు.

## అనుమతి అర్హత లేని డయాగ్నొస్టిక్ కేంద్రాలు సీజ్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ ఆకస్మికంగా తన సిబ్బందితో కలిసి హెల్త్ లైన్ డయాగ్నొస్టిక్ సెంటర్ శివనగర్ త్రివేణి లాబరేటరీ పోర్ట్ వరంగల్ ఇన్స్పెక్షన్ చేసి అర్హత లేని డాక్టర్లు రిజిస్ట్రేషన్ లేని క్లినిక్లను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టాటికల్ ఆఫీసర్ విజయలక్ష్మి డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ఎల్డీ కంప్యూటర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నూతన బాక్స్ డ్రైన్స్ అవసరం ఉన్న ప్రదేశంలో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చినఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్,( అక్టోబర్ 26) అక్షిత ప్రతినిధి**

శనివారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో గడ్డిఅన్నారం డివిజన్ రెడ్డి బ్రదర్స్ చుట్టుప్రక్కల ప్రజలు మరియు వివేకానంద నగర్ చుట్టుపక్కల ప్రజలు కలవడం జరిగింది. గతంలో రెడ్డి బ్రదర్స్ గల్లీ నుంచి వివేకానంద నగర్ వరకు 1200 ఏం.ఏం.డయా ట్రంక్ లైన్ నిర్మించడం జరిగింది. అయితే అట్టి స్థానంలో నూతన బాక్స్ డ్రైన్స్ నిర్మాణం చేపట్టదలచుకున్నా నేపథ్యంలో కాలనీవాసులు వచ్చి మాకు ఎలాగూ ట్రంక్ లైన్ నిర్మించడం జరిగింది. కావున సరూర్ నగర్ చెరువు నుంచి వచ్చే వరదనీరు పోవడానికి నూతన బాక్స్ డ్రైన్స్ నిర్మాణం డివిజన్ పరిధిలో మరొక చోటకు తరలిస్తే అట్టి కాలనీవారికి ప్రయోజనం ఉంటుంది అని వారు సుధీర్ రెడ్డి ని కోరడం జరిగింది. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీరు కోరిన విధంగా గడ్డిఅన్నారం డివిజన్ నందు అవసరం ఉన్న ప్రదేశంలో నూతన బాక్స్ డ్రైన్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, రమేష్ ముదిరాజ్, రమణరెడ్డి,యాదాశంకర్,దేవేందర్ రెడ్డి మరియు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

# మన్సూరాబాద్ డివిజన్ అభివృద్ధికి పెద్దపీట వేయాలని జి హెచ్ ఎంసి కమిషనర్‌కు వినతి

## జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**ఎల్బీనగర్,( అక్టోబర్ 26) అక్షిత ప్రతినిధి**

జి హెచ్ ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ట్యాంక్ బండ్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం జీఎస్ఎంసి కమిషనర్ కే. ఇలంబరితి ఐఏఎస్ ని కలిసి ప్రత్యేక చొరవ తీసుకొని మన్సూరాబాద్ డివిజన్ అభివృద్ధికి పెద్దపీట వేయాలని కోరుతూ శనివారం నాడు వినతి పత్రం అందజేసిన అనంతరం ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి వచ్చేటువంటి టాక్స్ ల ఆదాయం నిధులు తిరిగి ఎల్బీనగర్ ప్రాంతానికే అభివృద్ధి నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చింతలకుంట హర్ష టయోటా మల్లికార్జున నగర్ కమాన్ రోడ్డు సాయినాథ్ కాలనీ, బ్యాంక్ కాలనీ, పద్మావతి నగర్, ప్రగతి నగర్ తదితర కాలనీలకు ప్రధాన రహదారి మరియు సుబ్బయ్య హెూటల్ వెనకాల ఆగమయ్య నగర్ రోడ్లను వెంటనే నూతన రోడ్లు వేయాలని తెలిపారు. 20 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్నటువంటి శివం హిల్స్, దుర్గా నగర్ నుండి ప్రగతి నగర్ రోడ్డు, రాజరాజేశ్వరి కాలనీ, ఎల్లారెడ్డి కాలనీ ఫేస్-1, ఫేస్-2 బాలాజీ నగర్ ట్రంక్ లైన్ రోడ్ వరకు సి సి రోడ్ల అభివృద్ధి పనులు చేయాలని జీసెస్ కమిషనర్ ని కోరారు. గత జి హెచ్ ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ప్రత్యేక చొరవ తీసుకొని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిధులు కేటాయించడం జరిగిందని దాదాపు 319.90( మూడు కోట్ల పంతొమిది లక్షల తొంభైవేలు) సి రోడ్ల అభివృద్ధి పనులు అన్ని టెండర్ ప్రక్రియలో ఉన్నాయని 10 రోజుల్లో పనులు మొదలవుతాయని ఇంకా 4 కోట్ల రూపాయలు అభివృద్ధి పనుల కొరకు ప్రపోజల్స్ పెట్టడం జరిగిందని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి ప్రతి సంవత్సరం దాదాపు 500 కోట్ల రూపాయలు ఇంటి నిర్మాణ పర్మిషన్లళ ద్వారా, ఇంటి టాక్స్ ల ద్వారా, వివిధ టాక్స్ ల రూపంగా జిహెచ్ఎంసికి ఆదాయం వస్తుందని అదే తీరుగా తిరిగి ఎల్బీనగర్ ప్రాంతానికే అభివృద్ధి పనుల కొరకు నిధులు కేటాయించాలని గతంలో జి హెచ్ ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కి కార్పొరేటర్లందరూ వివరించడం జరిగిందని ఇప్పుడు సానుకూలంగా అధికారులు స్పందించి నిధులు కేటాయిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో నియంతృత్వ ధోరణిలతో అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేసేవారని ఇప్పుడున్న ప్రభుత్వంలో అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను, కావాల్సిన అభివృద్ధి పనులకు పెద్దపేట వేస్తున్నారని జి హెచ్ ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి కీ, జి హెచ్ ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కి, ఇప్పుడున్న కే. ఇలంబరితి ఐఏఎస్ కి, జోనల్ కమిషనర్ శ్రీ హేమంత కేశవ పాటిల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ది కోదాడ మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**కోదాడ అక్షిత ప్రతినిధి**



కోదాడ పట్టణంలో మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆఫీస్ నందు కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మినీ లారీ ఓనర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడిగా షేక్ నయీమ్, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ ఫక్రుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా నర్రా శేషు, సహాయ కార్యదర్శులుగా షేక్ హన్ను, షేక్ రఫీ, కోశాధికారిగా షేక్ షఫీ, కార్యవర్గ సభ్యులుగా షేక్ పాషా, రాజాలు, శ్యాంరెడ్డి, నసీర్, ఖాదర్ జానీ, అఖిల్ , గౌరవ సలహాదారుగా షేక్ ఖాజామొయినుద్దీన్, వెంకటరత్నం, గౌరవ అధ్యక్షుడుగా షేక్ ఖాజా మొయినుద్దీన్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు షేక్ నయీమ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయడం చట్టరిత్యా నేరం కాబట్టి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. ఏదైనా ప్రమాదం అనుకోకుండా జరిగితే తప్పకుండా పోలీసులకు సమాచారం అందించాల్సిన బాధ్యత మనందరికి ఉందని అయన సూచించారు.

## సాయిబాబా సంస్మరణ సభను విజయవంతం చేయండి:



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

ఆదివారంసూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయి త్రివేణి డిగ్రీ కళాశాలలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే సాయిబాబా సంస్మరణ సభను విజయవంతం చేయాలని సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్.భద్రయ్య,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హుస్సేన్ పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజా సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మతోన్మాద ఫాసిస్ట్ శక్తులు రాజ్యాధికారం చేపట్టిన తర్వాత పౌర ప్రజాస్వామ్య హక్కులు అణచివేతకు గురవుతున్నాయని, రోజురోజుకీ ఫాసిజం పెరిగిపోతున్నదని అన్నారు. సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు, పీడత ప్రజలకు తీరని లోటు అన్నారు. పాలకులు రాజ్యాంగంలో ఉన్న హక్కులను కాలరాస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమకారులను నల్ల చట్టాల పేరుతో హింసకు గురి చేస్తున్నారు అన్నారు. ఈ క్రమంలోనే సాయిబాబా పై నిరాధారణమైన కేసులు పెట్టి పది సంవత్సరాలు అండా జైలులో నిర్బంధిస్తే చివరికి నిర్దోషిగా విడుదలయ్యాడు అన్నారు. జైల్లోనే తన ఆరోగ్యం అంత క్షీణించుకోగా చివరి క్షణంలో విడుదలైన 7 నెలల తర్వాత మరణించాడు అన్నారు. ఇది ముమ్మాటికీ రాజ్యం చేసిన హత్య. సాయిబాబా జీవితమంతా పీడిత ప్రజల కోసం,ఆదివాసుల కోసం పోరాటం చేశాడు అన్నారు. 1996లో వరంగల్ డిక్లరేషన్ పేరుతో వరంగల్లో జరిగిన సభకు నాయకత్వం వహించాడు అన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం.. ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా శనివారంసూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ రక్తదాన శిబిరం నందు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పాల్గొని మొదటగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున యువత పాల్గొని వారి రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాల అస్మారకంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశామన్నారు. పోలీసుల త్యాగాలు బలిదానాలను ప్రజలు గుర్తించాలని శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలని ఎస్పి గారు విజ్ఞప్తి చేశారు. రక్తదానం ప్రాణదానమని ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు అత్యవసర సమయంలో ఎందరో రక్తం అందగా ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి పరిస్థితి రాకుండా అవసరమైన వారికి సరైన సమయంలో రక్తం అందాలని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పెద్ద ఎత్తున యువత తరలివచ్చి రక్తదానం చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. సూర్యాపేట జిల్లా ఆసుపత్రి సిబ్బంది పాల్గొని రక్త దాతల నుండి రక్తాన్ని సేకరించారు. అలాగే తలసేమియా పిల్లలకు ఉపయోగపడే విధంగా తలసేమియా పరిరక్షణ స్వచ్ఛంద సంస్థ వారు కూడా దాతల నుండి రక్తాన్ని సేకరించారు.ఈ శిబిరం నందు యువత, పోలీసు సిబ్బంది కలిసి 200 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వర రావు, ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఏ ఆర్ డి ఎస్ పి నరసింహా చారి, సూర్యాపేట డి.ఎస్.పి.రవి, ఆర్ ఐ నారాయణ రాజు, సీఐ లు రాజశేఖర్, సురేందర్ రెడ్డి, శ్రీను, రఘువీర్ రెడ్డి, ఎస్సై లు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



## వీధి వ్యాపారులు ఫుట్ పాత్ ఆక్రమిస్తే కఠిన చర్యలు..ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్





**కోదాడ అక్షిత ప్రతినిధి**

వీధి వ్యాపారులు ఫుట్ పాత్ ను ఆక్రమించకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో ఫుట్ పాత్ ను ఆక్రమించుకొని వ్యాపారం చేస్తున్న వీధి వ్యాపారుల సామాగ్రిని క్రమబద్ధీకరణ చేసి మాట్లాడారు. ఫుట్ పాత్ ను ఆక్రమణ చేయడం మూలంగా ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కొనుగోలుదారుడు రోడ్లపైనే బండ్లు ఆపడం వల్ల యాక్సిడెంట్లు అవుతున్నాయని మరో మారు ఫుట్ పాత్ ను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట హెడ్ కానిస్టేబుల్ కహీం రమేష్ హెూంగార్డ్స్ పచ్చిపాల శ్రీనివాసరావు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు



www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# భారత్-చైనా సంబంధాల్లో ముఖ్య ఘట్టం



వాస్తవాధీన రేఖ (లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్-ఎల్.ఒ.సి) పొడుగునా గస్తీ ఏర్పాట్లపై భారత్-చైనాల మధ్య ఒక ఒప్పందం కుదిరినట్టు భారత ప్రభుత్వం అక్టోబర్ 21న ప్రకటించింది. ఇది స్వాగతించదగిన పరిణామం. ఈ రెండు పొరుగు దేశాల మధ్య సంబంధాల సాధారణీకరణకు ఇది దారితీస్తుందని ఆశించవచ్చు. 2020లో గాల్వాన్ లోయలో సరిహద్దు ఘర్షణల తర్వాత భారత్-చైనాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ ఘర్షణలు పూర్తి స్థాయి యుద్ధానికి దారి తీయకుండా చూడాలని రెండు దేశాలు అంగీకరించాయి. 2020 నుంచి ఇరు దేశాల మధ్య సైనిక దౌత్య స్థాయిల్లో 31 దఫాల చర్చలు జరిగాయి. ఇరు పక్షాలకు చెందిన సైనిక కమాండర్లు సైనిక చర్చల్లో పాల్గొన్నారు. కాగా భారత్-చైనా సరిహద్దు వ్యవహారాల సంప్రదింపులు సమన్వయ యంత్రాంగం (డబ్ల్యు.ఎం.సి.సి) ఆధ్వర్యంలో దౌత్య స్థాయి చర్చలు జరిగాయి. రాజకీయ నాయకత్వ జోక్యంతో ఈ చర్చలు నిర్ణయాత్మక దశకు చేరుకున్నాయి. సాధారణ సంబంధాల పునరుద్ధరణ అవసరాన్ని రాజకీయ నాయకత్వం గుర్తించింది. "భారత్- చైనాల మధ్య స్థిరమైన శాంతియుత సంబంధాలు మన రెండు దేశాలకే గాక మొత్తం ప్రాంతానికి, ప్రపంచానికి కూడా అవసరం" అని మోడీ అన్న మాటల్లో ఈ వైఖరినే ప్రతిబింబించారు. విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ని రెండు మాసాల మధ్యలో రెండు సార్లు (జులై, ఆగష్టు నెలల్లో) కలుసుకున్నారు. రష్యా లోని సెయింట్ పీటర్స్ బర్గ్‌లో 'బ్రిక్స్' సమావేశాలతో పాటు భద్రతా వ్యవహారాల సలహాదార్ల సమావేశం నేపథ్యంలో అజిత్ దోవల్ కూడా వాంగ్ యీ ని కలుసుకున్నారు. వీటి కొనసాగింపుగా డబ్ల్యు.ఎం.సి.సి రెండు సార్లు వెంట వెంట సమావేశాలు జరిపింది. చాలా సహనంతోనూ చాలా నికరంగానూ సాగించిన దౌత్య నీతి ఫలితమే ఈ ఒప్పంద మని జైశంకర్ పేర్కొనడానికి కారణమదే. రెండు దేశాల మధ్య వివాదాల పరిష్కారానికి సరైన మార్గం కూడా అదే. రష్యాలోని కజన్‌లో 'బ్రిక్స్' శిఖరాగ్రసభ నేపథ్యంలో ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు సీ జిన్‌పింగ్‌ల ద్వైపాక్షిక సమావేశం జరగడానికి ఈ దౌత్యపరమైన ప్రయత్నాలన్నీ బాట వేశాయి.

## తొలిసారి భేటీ ప్రాధాన్యత

2020 ప్రతిష్టంభన తర్వాత ఉభయ నాయకులు ద్వైపాక్షిక భేటీ జరపడం ఇదే మొదటిసారి గనక ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ద్వైపాక్షిక సంబంధాలను సుస్థిరపర్చుకోవడానికి, పునర్నిర్మించుకో వడానికి తగు చర్యలు తీసుకోవాలని ఇరువురు నాయకులు అంగీకారానికి వచ్చారు. భారత దేశ బూర్జువా వర్గానికి ఎదురైన ఆర్థిక సమస్యలే చైనాతో వ్యాపారం చేసుకున్నే సదుపాయాన్ని సరళతరం చేసేందుకోసం ఒత్తిడి తెచ్చేలా చేశాయి. వాణిజ్య మంత్రిత్వ శాఖ చెప్పే ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య 562.9 వందల కోట్ల డాలర్లతో చైనా ఇండియా దిగుమతులలో అగ్ర స్థానంలో నిలిచి వుంది. ప్రస్తుత ప్రపంచీకరణ ఆర్థికావరణంలో ఆర్థిక సహకారాన్ని పెంచుకోవడం ఉభయ దేశాలకూ లాభదాయకమని అంతకంతకూ ఎక్కువగా గుర్తించబడింది. భారత దేశాన్ని ఒక ఉత్పత్తి కేంద్రంగా మార్చాలంటే విద్యుత్ వాహనాలు (ఇ.వి లు), స్మార్ట్ ఫోన్లు, సోలార్ ఫోన్లు, మందుల వంటి కొన్ని సరుకులు ఉత్పత్తి చేసే పరిశ్రమలను భారత ప్రభుత్వం కీలకంగా గుర్తించింది. చైనాతో ఆర్థిక సంబంధాల పునరుద్ధరణ ఈ పరిశ్రమలలో అత్యధిక వాటికి ఉపయోగంగా వుంటుంది. ఉత్పత్తి రంగంలో సంయుక్త పథకాలకు చైనా నుంచి పెట్టుబడులు రావడం పట్ల ప్రస్తుతం వున్న ప్రతికూల వైఖరి మారవలసి వుంటుంది. విద్యుత్ వాహనాల తయారీలో ప్రపంచంలోనే అగ్ర స్థానంలో వున్న అతి పెద్ద చైనా పరిశ్రమ బివైడి 2023లో ఒక భారతీయ కంపెనీలో వంద కోట్ల డాలర్ల పెట్టుబడి పెడతానంటే తిరస్కరించడం ముందుచూపు లేకుండా తీసుకున్న చర్య. విద్యుత్ వాహనాలు, బ్యాటరీల తయారీ కర్మాగారం స్థాపించి వుంటే భారత దేశం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉత్పత్తి ప్రక్రియలనూ అందుకునేందుకు సహాయపడేది.

## అంతర్జాతీయ ప్రభావం, అమెరికా పాత్ర

వేగంగా మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితి కూడా ఈ రెండు దేశాల మధ్య సంబంధాల సాధారణీకరణ అవసరం గుర్తించాల్సిన స్థితిని కల్పించింది. ఉక్రెయిన్ యుద్ధం, గాజా పశ్చిమాసియాలలో ఇజ్రాయిల్ దురాక్రమణ వనరుల పైన, వాణిజ్య మార్గాల పైన, దేశాల మధ్య సంబంధాల పైన తీవ్ర ప్రభావం వేశాయి. తమ వ్యవహారాలన్నీ కేవలం అమెరికాతోనే జతపర్చడం విషతుల్యమని చాలా దేశాలు కళ్లు తెరిచి గుర్తించాల్సి వచ్చింది. ఈ పూర్వ రంగంలో 'బ్రిక్స్' వంటి కూటములు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అలాంటి బృందాలలో చేరాలనే ఆకాంక్షను అనేక దేశాలు బహిరంగంగానే వెల్లడిస్తున్నాయి. పశ్చిమాసియాలో రెండు ప్రాంతీయ అధికార కేంద్రాలుగా వున్న సౌదీ అరేబియా, ఇరాన్ ఈ మధ్యనే ఈ కూటమిలో చేరాయి. తన చుట్టూ ఇలాంటి భౌగోళిక రాజకీయ మార్పులు సంభవిస్తుంటే ఈ కూటమిలో ఇండియా వొంటిగొట్టుగా వుండజాలదు. కూటమి వ్యవస్థాపక సభ్య దేశాలైన వాటితో శత్రుపూరిత సంబంధాలు గాక సత్సంబంధాలు కలిగివుండటం సహజం. 2020 సరిహద్దు ఘర్షణల తర్వాత భారత ప్రభుత్వం అమెరికాతో తన సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంది. అనేక రక్షణ ఒప్పందాలు మాత్రమే గాక భారత్-చైనా వివాద సరిహద్దు గురించి వాస్తవ సమాచారం.

# చేర్యాల బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు గా కిరణ్



**చేర్యాల అక్టోబర్ 26 అక్షిత ప్రతినిధి:**


జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం చేర్యాల మండల సోషల్ మీడియా అధ్యక్షులు గా వీరన్నపేట గ్రామానికి చెందిన బంగారిగళ్ళ కిరణ్ నియమిస్తూ చేర్యాల మండల బి.ఆర్.ఎస్ పార్టీ ప్రకటించింది. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో సోషల్ మీడియా అధ్యక్ష పదవి ఇచ్చినందున, బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి మరింత బాధ్యతగా పనిచేస్తానని తెలుపుతూ, నాకు ఈ పదవి రావడానికి సహకరించిన మండల పార్టీ అధ్యక్షులు అనంతుల మల్లేశం, చేర్యాల మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, బిఆర్ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు మరియు నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మహారాష్ట్ర,జార్ఖండ్ ఎన్నికలకు దూరం

## ఆప్ అధినేత కేజ్రీవాల్ నిర్ణయం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:**

హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి ఖాతా తెరవడంలో విఫలమైన ఆమ్ ఆద్మీ పార్టీ మహారాష్ట్ర ఎన్నికల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయించిందని ఆ పార్టీ నేత సంజయ్ సింగ్ తెలిపారు. మహా వికాస్ అఘాఢీ కూటమిలోని పార్టీలకు మద్దతుగా తమ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని చెప్పారు. మహారాష్ట్రతో పాటు ఝార్ఖండ్ విషయంలోనూ ఆమ్ ఆద్మీ పార్టీ ఇదే వైఖరి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. హేమంత్ సోరెన్‌కు మద్దతుగా ఝార్ఖండ్ ముక్తి మోర్చాకు కేజ్రీవాల్ ప్రచారం చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. మహారాష్ట్రలోని 288 స్థానాలకు నవంబర్ 20న పోలింగ్ జరనుండగా.. ఝర్ఖండ్‌లో 13, 20 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. 23న ఫలితాలు వెలువడనున్నాయి. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి పోటీగా విపక్ష పార్టీలన్నీ ఇండియా కూటమి స్థాపించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా లోక్‌సభ ఎన్నికల్లో దిల్లీ, గుజరాత్, హరియాణా రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో కలిసి ఆప్ పోటీ చేసింది. ఒక్క పంజాబ్‌లో మాత్రం ఒంటరిగా బరిలోకి దిగింది. ఇటీవల జరిగిన హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం సొంతంగా పోటీ చేసి ఖాతా తెరవడంలో విఫలమైంది. తాజాగా మహారాష్ట్ర, ఝర్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా నిలిచింది.



# దుండిగల్‌లో ప్రభుత్వం రైతుల భూములు గద్దల్లా వాలి లాక్కుంటే సహించేది లేదు..

## రైతులను ఇబ్బంది పెడితే కోర్టుకు వెళ్లి రైతుల పక్షాన పోరాటం చేస్తాం.మల్కాజ్గిరి ఎంపీ..





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో దుండిగల్ లో రైతుల భూములు గద్దల్లా వాలి లాక్కుంటే సహించేది లేదు.అవసరమైతే హాకోర్టును ఆశ్రయించి.పేద పక్షాన పోరాడుతామని మల్కాజిగి జిల్లా ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు..దుండిగల్ లోని సర్వే నంబర్ 453,454 లో 446 ఎకరాల అసైన్డ్ భూమి ఉండగా సుమారు 355 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ఐఐసి కి అప్పగించేందుకు శుక్రవారం సర్వే నిర్వహించడంతో అడ్డుకున్న గ్రామస్తులు శనివారం దుండిగల్ వార్డు కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు,ఈటెల రాజేందర్ రైతుల ఆందోళనకు మద్దతుగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అలాట్ చేసిన భూములను ఎప్పుడు పడితే అప్పుడు లాక్కునే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు,ప్రజా అవసరాల కోసం వాడుకోవాల్సి వస్తే రైతులకు పరిహారం చెల్లించాల్సి ఉంటుందన్నారు,రైతులను ఇబ్బంది పడితే కోర్టుకు వెళ్లి రైతుల పక్షాన పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారన్నారు,40 సంవచ్చారాల కృతం ప్రభుత్వ రైతులకు పట్టాలు ఇచ్చారని వ్యవసాయం చేసుకుంటూ బ్రతుకుతున్నారని గద్దల్లా వాలి భూములను లాక్కుంటే సహించేది లేదన్నారు,ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించినప్పుడు పట్టా భూములకు పరిహారం చెల్లించిన విదంగా అసైన్డ్ భూములకు పరిహారం చెల్లించినట్లు గుర్తు చేశారు,15 సంవచ్చారాలు దాటితే కొన్ని రాష్ట్రాల్లో రైతులకు పూర్తి హక్కు కల్పించినట్లు గుర్తు చేశారు,రాష్ట్ర ప్రభుత్వం బ్రోకర్ లా వ్యవహరిస్తూ రైతులకు అన్యాయం చేయవద్దని హితవు పలికారు

### ప్రభుత్వ ఆదేశాలను పాటించక తప్పదు..తహసీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్..

ప్రభుత్వ ఆదేశాలను ఎవరైనా పాటించాల్సి ఉంటుందని,సర్వే నంబర్ 453,454 లోని 446 ఎకరాల్లో డబల్ బెడ్ రూమ్స్,డంపింగ్ యార్డ్,ఔటర్ రింగ్ రోడ్డులో సుమారు 60 ఏకారులు కేటాయించగా మిగతా భూమిని రైతుల నుండి రెస్యూమ్ చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని దుండిగల్ మండల తహసీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్ తెలిపారు,సర్వే నంబర్ 453,454 లోని భూమి ఇప్పటికి ప్రభుత్వం ఆధీనంలోనే ఉందన్నారు, రైతులు సానూకూలంగా స్పంచించాలన్నారు, రైతులకు నష్టపరిహారం చెల్లించే అవకాశం ఉందని ప్రభుత్వానికి సహకరించాలన్నారు ,అసైన్డ్ భూమిలో కేవలం వ్యవసాయం చేసుకోవాలి తప్పా అమ్ముకునే అధికారం ఎవరికి లేదని గుర్తుచేశారు,సర్వే కు వెళ్లిన అధికారులపై ఆడపిల్లలు అని చూడకుండా ఇష్టాను సారంగా వ్యవహరించడం గ్రామస్తులకు తగదన్నారు,ప్రభుత్వ ఆదేశాను సారం సర్వే 453,454 అసైన్డ్ భూములలో త్వరలో సర్వే నిర్వహించి రెస్యూమ్ చేసుకుంటున్నట్లు తెలిపారు..

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**వేములపల్లి అక్షిత న్యూస్:**

వేములపల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన పురాణపు ఏలియా, సందనబోయిన అంజయ్య ఇటీవలఅనారోగ్యకారణంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు శనివారం స్థానిక నాయకులతో కలిసి మృతుల కుటుంబసభ్యులనుపరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ మోసిన్ అలీ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి,నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్, జెర్రిపోతుల రాములు గౌడ్, షేక్ మౌలాలి, చంద్రయ్య, వెంకటేశ్వర్లు,తరి సైదులు, వెంకన్న, జగన్,రమేష్ నారాయణ, అశోక్,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు అండగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిది**

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన చిర్రా ఈరమ్మ గత కొద్ది రోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ తొర్రూర్ యాదగిరిరెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె కుమారులు చెర్ల సప్తగిరి యుగిందర్ లు వైద్య ఖర్చులు ఇబ్బంది పడుతున్న సమాచారం తెలుసుకున్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మానవత్వ దృక్పథంతో చలించిపోయి శనివారం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారికి అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఈరమ్మకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లెతాకుల మహేందర్ రెడ్డి, యాదవ రెడ్డి, సురేందర్ రెడ్డి, కోల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# పక్కాగా పశు గణన ..ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

పశుసంవర్ధక శాఖ మిర్యాలగూడ డివిజన్ లో 21వ అఖిలభారత పశుగణన ఈ నెల 25 నుండి ఫిబ్రవరి 28,2025 వరకు గ్రామాల్లో ప్రతి ఇంటి నుండి పశువులు, జీవాలు డేటా సేకరించి లైవ్ స్టాక్ సెన్సెస్ యాప్ లో ఆన్లైన్ చేయడం జరుగుతుందని, రైతులందరూ పశువుల సమగ్ర సమాచారాన్ని అందించి సహకరించాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. శనివారం పశు గణన పోస్టర్లను ఆయన స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.కార్యక్రమంలో మిర్యాలగూడ పశుసంవార్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రావు,తుంగపాడు డాక్టర్ జ్ఞానేశ్వర్ ప్రసాద్, ఆలగడప డాక్టర్ నాయిని దుర్గారమాదేవి దామరచర్ల డాక్టర్ సందీప్, కొండ్రపోలు డాక్టర్ స్వప్న, అడవిదేవులపల్లి డాక్టర్ మేఘ్యనాయక్, పశు వైద్య జెవిఓ జానీ పాషా, విఏలు అసిము, శ్రీకాంత్, గోపాలమిత్ర సూపర్వైజర్ శివారెడ్డి పాల్గొన్నారు.

# ఆపదలో ఉండే కార్మికులకు అండగా ఉంటూ న్యాయం చేస్తాం..

## బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకులు..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్ నగర్ లో భవన నిర్మాణ ఓనర్ జమీన్ దగ్గర గత కొన్ని నెలల నుంచి భవన నిర్మాణ పనులు చేస్తున్న, మనీ అనే భవన భవన నిర్మాణ కార్మికుడు, ఓనర్ జమీన్, మన్ని కి రావలసిన ఒక్క నెల వేతనం రావాల్సి ఉండగా ఓనర్ జమీన్ వేతనం ఇవ్వకుండా మనీ మేస్త్రి కార్మికుడిని చాలా దురుసుగా మాట్లాడి బెదిరించి పంపించేవాడు.. భవన కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక వాళ్లకు తెలిసిన సన్నిహితుల ద్వారా రవిసింగ్ అనే కార్మిక నాయకుడు ఆపదలో ఉండే కార్మికులకు అండగా ఉంటూ న్యాయం చేస్తాడని తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం దగ్గరికి వెళ్లి భవన నిర్మాణ కార్మికునికి జరిగిన అన్యాయం గురించి వివరించడం జరిగింది.. వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన భవన నిర్మాణ ఓనర్ జమీన్, తో మాట్లాడి మనీ కి రావాల్సిన ఒక్క నెల వేతనం మొత్తం ఇప్పించడం జరిగింది.మనీ మేస్త్రి భవన నిర్మాణ కార్మికుడు మాట్లాడుతూ ఆపదలో వున నన్ను ఒక దేవుడిలా నన్ను మా కుటుంబాన్ని ఆదుకున్న కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు...



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ఆట



# మహమ్మద్ షమీ జట్టులోకి ఎంట్రీ

**అక్షిత ప్రతినిధి :**



పూణే వేదికగా జరుగుతున్న రెండవ టెస్టులోనూ తీవ్రంగా ఇబ్బంది పడుతోంది. న్యూజిలాండ్ జట్టు బౌలింగ్ ను ఎదుర్కోలేక ఆపసోపాలు పడుతోంది. న్యూజిలాండ్ జట్టుతో టెస్ట్ సిరీస్ ముగిసిన తర్వాత టీమిండియా దక్షిణాఫ్రికాలో టి20 సిరీస్ ఆడుతుంది. అనంతరం నవంబర్లో బోర్డర్ %-% గవాస్కర్ ట్రోఫీ నిమిత్తం ఆస్ట్రేలియా బయలుదేరుతుంది. గత రెండు సీజన్లో ఆస్ట్రేలియాపై టీమిండియా విజయం సాధించింది. ఈ క్రమంలో ఈసారి కూడా విజయం సాధించి హ్యాట్రిక్ దక్కించుకోవాలని రోహిత్ సేన భావిస్తోంది. న్యూజిలాండ్ జట్టుపై ఆడుతున్న టీమిండియా.. బౌలింగ్ విభాగంలో ఆశించినత స్థాయిలో ప్రదర్శన చూపించడం లేదు.. పేస్ బౌలర్ బుమ్రా సత్తా చాటడం లేదు.. సిరాజ్ ఆశించినంత స్థాయిలో ఆడక పోవడంతో అతడిని పక్కన పెట్టారు. పేస్ బౌలింగ్ కు సహకరించే ఆస్ట్రేలియా మైదానాలపై భారత బౌలర్లు ఇలాంటి ప్రదర్శన చేస్తే మాత్రం దారుణమైన పరాభవం తప్పదు. ఈ క్రమంలో టీమిండియా బౌలింగ్ విభాగానికి కొత్త శక్తి ఇచ్చేలా.. సీనియర్ బౌలర్ మహమ్మద్ షమీ జట్టులోకి ఎంట్రీ ఇస్తున్నాడు. షమీ మోకాలికి ఇటీవల సర్జరీ చేయించుకున్నాడు. అందువల్లే అతడు టి20 వరల్డ్ కప్, అంతకుముందు జరిగిన ఐపిఎల్ కు దూరమయ్యాడు. వన్డే వరల్డ్ కప్ లో షమీ అద్భుతమైన ప్రదర్శన చూపించాడు. ముఖ్యంగా న్యూజిలాండ్ జట్టుతో జరిగిన మ్యాచ్ లో అత్యుత్తమంగా బౌలింగ్ వేశాడు. మోకాలి సర్జరీ చేయించుకున్న తర్వాత కోలుకున్న షమీ.. బెంగాల్ జట్టు తరుపున రంజీ క్రికెట్ ఆడనున్నాడు. ఇదే విషయాన్ని బెంగాల్ జట్టు కోచ్ లక్ష్మీ రతన్ శుక్లా పేర్కొన్నాడు. షమీ బెంగాల్ జట్టు తరఫున ఆడతాడు. అయితే కేరళతో జరిగే మ్యాచ్ కు అతడు అందుబాటులో ఉండే అవకాశం లేదు. త్వరలోనే అతడు జట్టుతో కలుస్తాడు. కర్ణాటక, మధ్యప్రదేశ్ జట్లతో జరిగే కీలక మ్యాచ్ లలో అతడు ఆడుతాడు. షమీ అద్భుతమైన బౌలర్. జట్టుకు అతడి సేవలు అత్యంత అవసరం. ఆస్ట్రేలియా సిరీస్ ప్రారంభానికి ముందు అతడు రెండు మ్యాచ్ లు ఆడతానని నాతో చెప్పాడు. అతడు కనుక తన ఫామ్ దొరకబుచ్చుకుంటే ఆస్ట్రేలియాకు నిద్రలేని రాత్రులే" అని లక్ష్మీకాంత్ వ్యాఖ్యానించాడు. మోకాలి సర్జరీ తర్వాత కోలుకున్న షమీ నెట్ ప్రాక్టీస్ చేస్తున్నాడు.. తద్వారా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆడేందుకు ఉత్సాహంగా ఉన్నానని పేర్కొన్నాడు. కాగా, బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో గత రెండు సీజన్లలో భారత్ విజేతగా నిలిచింది. ఈసారి కూడా విజయం సాధించి.. హ్యాట్రిక్ దక్కించుకోవాలని భావిస్తోంది. సిరాజ్ అంతంతమాత్రంగా ప్రదర్శన చేస్తున్న నేపథ్యంలో.. అతడి స్థానంలో షమీ కి అవకాశం ఇచ్చే పరిస్థితి కనిపిస్తోందని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు.

## ఛాంపియన్‌షిప్‌లో టీమిండియా ఫైనల్‌కు చేరుకోవడం కష్టమేనా?

**అక్షిత ప్రతినిధి :**

పూణె టెస్ట్ మ్యాచ్‌లో భారత్‌ను ఓడించి న్యూజిలాండ్ జట్టు చరిత్ర సృష్టించింది. టామ్ లాథమ్ సారథ్యంలోని న్యూజిలాండ్ 69 ఏళ్ల తర్వాత భారత్‌లో టెస్టు క్రికెట్ చరిత్రలో తొలిసారిగా టెస్టు సిరీస్ విజయాన్ని నమోదు చేసింది. ఈ విధంగా, న్యూజిలాండ్‌పై ఓటమితో, 2023-25 ??ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో టీమిండియా ఫైనల్‌కు చేరుకోవడం కష్టంగా మారింది. న్యూజిలాండ్‌పై భారత జట్టు ఓటమి తర్వాత విజయ శాతం 68.06 నుంచి 62.82కి తగ్గింది. %ఔజ% ఫైనల్‌కు చేరుకోవడానికి ఇప్పుడు టీమ్ ఇండియాకు కేవలం ఆరు మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. న్యూజిలాండ్‌తో స్వదేశంలో టీమిండియా మూడో టెస్టు ఆడాల్సి ఉంది. దీని తర్వాత ఆస్ట్రేలియా టూర్‌లో ఐదు టెస్టు మ్యాచ్‌ల సుదీర్ఘ సిరీస్ ఆడాల్సి ఉంది. భారత్ ఇప్పుడు %ఔజ% ఫైనల్‌కు చేరుకోవాలంటే, మిగిలిన ఆరు మ్యాచ్‌లలో కనీసం నాలుగింటిలోనైనా గెలవాలి. ఇది జరగకపోతే టీమ్ ఇండియా ఇతర జట్ల ఫలితాలపై కూడా ఆధారపడాల్సి వస్తుంది. దక్షిణాఫ్రికా కూడా పాకిస్థాన్, శ్రీలంకతో స్వదేశంలో రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను ఆడాల్సి ఉంది. ఈ రెండు సిరీస్‌ల ఫలితాలు కూడా టీమ్ ఇండియాపై ప్రత్యక్ష ప్రభావం చూపనున్నాయి.



## ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుంటాం

**టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ**

మూడు మ్యాచుల టెస్టు సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ కోల్పోయింది. పూణే వేదికగా జరిగిన రెండో టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్ 113 పరుగుల తేడాతో భారత్ పై విజయం సాధించింది. ఈ విజయంలో మూడు మ్యాచుల సిరీస్‌లో కివీస్ ప్రస్తుతం 2-0 ఆధిక్యంలో కొనసాగుతోంది. 359 పరుగుల భారీ విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 245 పరుగులకే కుప్పకూలింది. టీమ్‌ఇండియా బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ (77) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించాడు. మిగిలిన వారిలో జడేజా (42) ఫర్వాలేదనిపించాడు. రోహిత్ శర్మ(8), విరాట్ కోహ్లీ (17), రిషబ్ పంత్ (0), సర్ఫరాజ్ ఖాన్ (9)లు విఫలం అయ్యారు. కివీస్ బౌలర్లలో మిచెల్ శాంట్నర్ ఆరు వికెట్లు తీశాడు. అజాజ్ పటేల్ రెండు వికెట్లు పడగొట్టాడు. గ్లెన్ ఫిలిప్స్ ఓ వికెట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ మొదట బ్యాటింగ్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో 259 పరుగులు చేసింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 156 పరుగులకే కుప్పకూలింది. దీంతో కివీస్ కు 103 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఆ తరువాత రెండో ఇన్నింగ్స్‌లో కివీస్ 255 పరుగులు చేసింది. దీంతో భారత్ ముందు 359 పరుగుల లక్ష్యం నిలవగా 245 పరుగులకే భారత్ ఆలౌటైంది. ఇక ఈ మ్యాచ్‌లో ఓటమిపై టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. ఓటమి తమని నిరాశపరిచిందని చెప్పాడు. తాను బ్యాటర్లు లేదా బౌలర్లను తప్పు పట్టే వ్యక్తిని కాదన్నాడు. సమిష్టి వైఫల్యం కారణంగానే ఓడిపోయినట్లు చెప్పుకొచ్చాడు. "ఈ ఓటమి నిరాశపరిచింది. ఇది మనం ఊహించినది కాదు. న్యూజిలాండ్‌కు క్రెడిట్ ఇవ్వాలి. వారు మా కంటే బాగా ఆడారు. మేము కొన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో విఫలం అయ్యాం. గెలవాలంటే 20 వికెట్లు తీయాలి. అదే సమయంలో స్కోరు బోర్డుపై పరుగులు ఉంచడం కూడా ముఖ్యమే. కివీస్‌ను రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ 260 పరుగుల లోపే కట్టడి చేశాం. ముఖ్యంగా తొలి ఇన్నింగ్స్ కివీస్ 200/3 తో ఉన్నప్పుడు భారత బౌలర్లు అద్భుతంగా రాణించారు. 259 పరుగులకే ఆలౌట్ చేశారు. మా ఓటమికి పిచ్ కారణం కాదు. తొలి ఇన్నింగ్స్‌ల్లో మేము ఇంకా కాస్త మెరుగ్గా బ్యాటింగ్ చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేది. బ్యాటర్లను లేదా బౌలర్లను తప్పుపట్టే వ్యక్తిని కాదు. ఇది సమిష్టి వైఫల్యం. ఈ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుంటాం. వాంఖడే వేదికగా జరగనున్న మూడో టెస్టులో తప్పులను సరిదిద్దుకుని మెరుగైన ప్రదర్శన చేస్తామనే నమ్మకంతో ఉన్నాం." అని రోహిత్ శర్మ అన్నాడు. సిరీస్ క్లీన్‌స్వీప్ కాకుండా ముంబైలో గెలుస్తామని చెప్పాడు.

# ట్రంప్ గెలిస్తే.. భారతీయ ఐటీ కుదేలే: ఫిలిప్‌క్యాపిటల్

**ఫిలిప్‌క్యాపిటల్ తాజా నివేదిక**

**వీసా నిబంధనలు మరింత కఠినతరం**

**భారత ఐటీ కంపెనీలకు ఇబ్బందేనన్న అంచనా**

**న్యూఢిల్లీ,**

అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న మదుపరులు అగ్రరాజ్యంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అమెరికానే పెద్దన్న. అందుకే ఆ దేశాధినేతగా ఎవరొచ్చినా వారు తీసుకొనే నిర్ణయాల ప్రభావం మిగతా దేశాలపైనా ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఈ ఎన్నికల్లో ఒకవేళ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ గెలిస్తే భారత్‌పై ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుందని, ముఖ్యంగా దేశీయ ఐటీ రంగం కుదేలవుతుందన్న అంచనాలు ఇప్పుడు వినిపిస్తుండటం గమనార్హం. ఫిలిప్‌క్యాపిటల్ తాజాగా విడుదల చేసిన నివేదిక ఇలాగే ఉన్నది మరి.

## ఇలా గట్టెక్కవచ్చు..

అయితే ట్రంప్ అధికారంలోకి వస్తే ఏర్పడే సవాళ్లను అధిగమించడానికి భారతీయ ఐటీ కంపెనీలకు కొన్ని మార్గాలున్నాయనీ ఈ రిపోర్టు పేర్కొన్నది. అక్కడి మార్కెట్లలో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించడం, డెలివరీ సెంటర్లు తెరవడం, సబ్‌కాంట్రాక్టర్లను పెట్టుకోవడం వంటివి కలిసి రావచ్చన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. ట్రంప్‌కు పోటీగా భారతీయ మూలాలున్న, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్తి కమలా హారిస్ అధ్యక్ష ఎన్నికల్లో నిలబడ్డారు. ప్రస్తుత బైడెన్ ప్రభుత్వంలో హారిస్ ఉపాధ్యక్షురాలిగా ఉన్నది తెలిసిందే. అయినప్పటికీ ట్రంప్‌కే ఎక్కువమంది ఓటర్లు మొగ్గుచూపుతున్నారన్న అంచనాలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఫిలిప్‌క్యాపిటల్ నివేదిక ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.

## మిగతా రంగాలపై..

అమెరికాలో ట్రంప్ మరోసారి అధికారంలోకి వస్తే.. భారతీయ రక్షణ, ఎనర్జీ, కమోడిటీస్ రంగాలకు లాభమేనని కూడా ఫిలిప్‌క్యాపిటల్ రిపోర్టు చెప్తున్నది. అమెరికాలో శిలాజ ఇంధన ఉత్పత్తి పెరిగి అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు, సహజ వాయువు ధరలు పడిపోవచ్చని, దీంతో వీటినే ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న భారత్‌లో పెట్రో ధరలు దిగిరావచ్చని చెప్తున్నారు. ఫలితంగా ద్రవ్యోల్బణం, వాణిజ్య లోటు తగ్గుతాయని, ఫారెక్స్ రిజర్వులకూ బలం చేకూరుతుందన్న అభిప్రాయాలున్నాయి. ఇక ట్రంప్ హయాంలో ఈవీ ప్రోత్సాహకాలు ఉండకపోవచ్చని, ఇది భారత్ నుంచి అక్కడికి ఎగుమతి అవుతున్న ఈవీ విడిభాగాలకు ప్రతికూలమని అంటున్నారు. అయితే గతంలో మాదిరే చైనాపట్ల అధిక సుంకాలను ట్రంప్ తీసుకొచ్చే వీలుందని, ఇది భారత్‌కు కలిసిరాగలదన్న వాదనలున్నాయి. రక్షణ, కమోడిటీస్, టెక్స్‌టైల్స్, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ రంగాల ఎగుమతులకూ డిమాండ్ పెరగవచ్చని తాజా రిపోర్టు అంచనా వేసింది. కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్ 5న జరుగబోతున్నాయి.

## వర్క్ వీసాలు కష్టమే

గతంలో అమెరికా అధ్యక్షుడిగా ఉన్న ట్రంప్.. అప్పట్లోనే వీసా పాలసీలు, వలస విధానాలపై కఠిన వైఖరిని ప్రదర్శించిన విషయం తెలిసిందే. మళ్లీ ట్రంపే గెలిస్తే.. అవే పరిస్థితులు నెలకొనవచ్చన్న అభిప్రాయాలు ఇప్పుడు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే వర్క్ వీసా నిబంధనలు ఇంకా కఠినం కావచ్చని, ఇది భారతీయ ఐటీ కంపెనీలకు శరాఘాతంలా పరిణమించవచ్చని ఫిలిప్‌క్యాపిటల్ చెప్తున్నది. భారతీయ ఐటీ కంపెనీలు అమెరికా తదితర దేశాల ప్రాజెక్టులపైనే ఎక్కువగా ఆధారపడి ఆర్జిస్తున్న సంగతి విదితమే. అక్కడికి భారతీయ ఉద్యోగులను పంపించి పని చేయిస్తున్నాయి. కానీ ఇప్పుడున్న బైడెన్‌కు ముందు ట్రంప్ కనబర్చిన వైఖరితో దేశ ఐటీ రంగం చాలా కష్టాలు పడాల్సి వచ్చింది. స్థానికులనే ఉద్యోగాల్లోకి తీసుకోవాలంటూ వీసాలు రాకుండా అడ్డుకున్నారు. ఫలితంగా అమెరికన్లకు అన్నిరకాల నైపుణ్యాలను పెద్ద ఎత్తున ఖర్చుపెట్టిమరీ నేర్పించుకోవాల్సి వచ్చింది. అంతేగాక వేతనాలూ భారంగానే తయారయ్యాయి. భారత్‌తో పోల్చితే అక్కడి ఫ్రెషర్లకు ఎక్కువగా జీతాలివ్వాల్సి వచ్చింది. ఇది ఐటీ కంపెనీల ఆదాయం, లాభాలు, భారత్‌లో ఉద్యోగ నియామకాలనూ ప్రభావితం చేసింది.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## పడిపోయిన డిమాండ్.. 80 వేలకు దిగొచ్చిన పసిడి

**న్యూఢిల్లీ,**

గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయిలో దూసుకుపోయిన బంగారం ధరలు ఎట్టకేలకు దిగొచ్చింది. ధరలు గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో సామాన్యులు కొనుగోళ్లకు ముందుకురాకపోవడంతో డిమాండ్ అనూహ్యంగా పడిపోయింది. దీంతో ధరలు తగ్గాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో శుక్రవారం ఒకేరోజు తులం బంగారం ధర రూ.1,150 తగ్గి రూ.80,050కి దిగింది. బంగారంతోపాటు వెండి కూడా భారీగా తగ్గింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల కొనుగోలుదారులు కొనుగోళ్లకు దూరంగా ఉండటంతో కిలో వెండి ఏకంగా రూ.2,000 తగ్గి రూ.99,000కి తగ్గింది. అంతకుముందు వెండి రూ.1.01 లక్షలుగా ఉన్నది. ఆభరణాలు, రిటైలర్ల నుంచి డిమాండ్ పడిపోవడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లో బలహీనంగా ఉండటం ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని ఆభరణాల విక్రయదారుడు వెల్లడించారు.



# పాలేరు నియోజకవర్గంలో విద్యాశాఖ అధికారులు ఉన్నారా...?

### -సమయపాలన పాటించని ప్రభుత్వ టీచర్లు

### -బోధన వదిలేసి ఇతర వ్యాపారలలో లలో మునిగిపోతున్న టీచర్లు




ఖమ్మం /అక్షిత బ్యూరో :



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కూసుమంచి తిరుమలాయపాలెం మండలాలలో ప్రాథ మిక మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు బాధ్యత లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా సమయపాలన అసలు పాటించటం లేదు. పాఠశాలలో ప్రేయర్ సమయానికి సగం మంది టీచర్లు కూడా అందుబాటులో ఉండటం లేదు. సాయంత్రం 3:30 గంటలకు పాఠశాల వదిలి వెళ్తున్నారు. కూసుమంచి తిరుమలాయపాలెం మండలంలోని పలు తండాలలో ఏకోపాధ్యాయ పాఠశాలలో పది రోజుల క్రితం జాయిన్ అయిన నూతన టీచర్లు అర్ధగంట ముందుగానే పాఠశాల వదిలి వెళ్తున్నారు. మరికొన్ని పాఠశాలలో విద్యార్థులు కంటే టీచర్లే ఎక్కువగా ఉండటంతో పిల్లల్ని పట్టించుకోకుండా స్టాఫ్ రూమ్ కే టీచర్లు పరిమితం అవుతున్నారు. మండల విద్యాశాఖ అధికారులు ఉన్న పట్టించుకునే పరిస్థితిలో లేరు. అసలు తనిఖీ లు మర్చిపోయారు. మరికొన్ని పాఠశాలల్లో విద్యార్థులు లేకున్నా సంఖ్య ఎక్కువగా చూపించి అదనపు టీచర్లతో భర్తీ చేశారు. దింతో సీనియర్ టీచర్స్ జూనియర్ల పై భారం వేసి స్కూల్ లో ఉండటం లేదు. ఇక కూసుమంచి తిరుమలయపాలెం మండలంలో పలు తండాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు హాజరు పట్టికలో సంతకాలు పెట్టేసి వారి వారి వ్యాపారలలో ఇతర వ్యాపకాలలో బిజీగా ఉంటున్నారు. ఎంఈవో లు ఆఫీసులకే పరిమితం అవుతున్నారు.

# సామాన్యుడి నడ్డి వీరుస్తున్న నిత్యావసర ధరలు

### సిపిఎం మండల కార్యదర్శి ఎస్కె యాకుబ్

గరిడేపల్లి అక్షిత ప్రతినిధి.



దేశంలో నిత్యావసర ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యస్ కే యాకుబ్ అన్నారు. శనివారం రోజు తహసిల్దార్ కార్యాలయం ముందు నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి అని కోరుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ కేంద్రం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం కేవలం తమ స్వార్ధ రాజకీయాలకు కొమ్ము కాస్తూ స్వలాభం కోసం మాత్రమే రాజకీయాలు చేస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. మరో పక్క సామాన్యుడు ఆకలితో పస్తులు ఉంటుంటే తమకేమి పట్టనట్టు వ్యవహారిస్తున్నారు అని అన్నారు. నిత్యావసర ధరలు పెరిగి పండగ పూట కూడా పేద ప్రజలు పస్తులు ఉంటున్నారు. అని కేవలం కేంద్ర ప్రభుత్వం ధరల విషయం లో పట్టించుకోవట్లేదు అని తద్వారా పేదరికం లోనే సామాన్యుడి జీవితం గడిచి పోతుంది అన్నారు. కులం మతాల మీద మాట్లడే నాయకులు పేద ప్రజల జీవితాల మీద మాట్లడకపోవడం దురదృష్ట కరం అన్నారు. నూనె పప్పు మీద కేజీ కి 25 రూపాయిలు పెంచిందని న్నారు. ఎప్పటికైనా కుళ్ళు రాజకీయాలు మాని అభివృద్ధి పై ద్రుష్టి పెట్టలని లేకుంటే ప్రజలు తగిన సమయం లో బుద్ధి చెప్తారని అన్నారు. అనంతరం డిప్యూటీ తహశిల్దార్ కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమం లో బొల్లెపెల్లి శ్రీనివాస్, దోసపాటి బిక్షం, మండవ సైదులు, సారెడ్డి పాపి రెడ్డి, వీర రాఘవులు, విరస్వామి, లక్సయ్య, జిలకర పెంటయ్య, శ్రీనివాస్, జానీ బాబు తో పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్ను ఆయాను నియమించాలి...!

జనగామ, అక్షిత ప్రతినిధి:



బచ్చన్నపేట మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఉన్నటువంటి మూడు అంగన్వాడి కేంద్రాల్లో ఫస్ట్ కేంద్రంలో టీచర్ లేక మూడవ కేంద్రంలో ఆయా లేక పిల్లలు గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడుతున్నారని సిపిఎం మండల కమిటీ సభ్యులు తాడేం రాములు అన్నారు. శనివారం లింగంపల్లి సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలను స్కూలును సిపిఎం బృందం సందర్శించారు. ఈ సందర్భంగా తాడేం రాములు మాట్లాడుతూ... ప్రైవేట్ స్కూల్లో ఉన్నటువంటి ఆట వస్తువులను చూసి ప్రైవేటుకు అలవాటు పడుతున్నటువంటి పిల్లలు ప్రభుత్వ స్కూల్లోకి రావాలంటేనే ఇబ్బందిగా ఉంటుందని ప్రభుత్వ స్కూల్లో కూడా పిల్లలకు ఆట వస్తువుల సౌకర్యం కల్పించాలని అప్పుడే పిల్లలు ప్రభుత్వ స్కూళ్లకు అలవాటు పడతారని అన్నారు. ఈ ఇబ్బందిని గమనించి విద్యాశాఖ అధికారులు అంగన్వాడి టీచర్ను ఆయాను వెంటనే నియమించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తాడూరి వెంకటమ్మ, శాఖా కార్యదర్శి బడంగల్ బలరాములు, సభ్యులు అమ్మరాజు లక్ష్మి, ముచ్చనపల్లి కుమార్, జంగా పోశయ పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మాడ్గులపల్లి, అక్షిత న్యూస్:

మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి యువజన విభాగం అధ్యక్షుడు వేముల సందీప్ -అనితల కుమార్తెలకు శనివారం నిర్వహించిన నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమంలో మిర్యాలగూడ తాజా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులను అక్షింతలు చల్లి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ మోసేన్ అలీ వేములపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, నాయకులు పోకల రాజు జెర్రిపోతుల రాములు గౌడ్, చిర్ర మల్లయ్య యాదవ్, షేక్ మౌలాలి, యాతం జానకిరెడ్డి, లక్ష్మి నరేందర్ రెడ్డి, చింతకాయల సైదులు యాదవ్,జానయ్య, జగన్ సందీప్ సంతు సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలి





## ప్రజలకు హాని కలిగించే సిమెంట్ ఫ్యాక్టరీని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించం

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## ఎమ్మెల్యే వీరేశం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ తో అఖిలపక్షం భేటీ



రామన్నపేట అక్షిత ప్రతినిధి

ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం నాడు రామన్నపేట పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులతో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ లను నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం కలిశారు. రామన్నపేట , సిరిపురం కొమ్మాయిగూడెం గ్రామాల మధ్యన ఏర్పాటుకు తలపెట్టిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ కొరకు ఈ నెల 23న జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణను రామన్నపేట ప్రజలు ముక్త కంఠంతో వ్యతిరేకించారు. అట్టి సమావేశంలో అక్కడ జాయింట్ కలెక్టర్ మరియు పొల్యూషన్ బోర్డు వాళ్ళ తీసుకున్న ప్రజల అభిప్రాయాలకు సంబంధించిన ప్రతులను ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ప్రజలకు హాని కలిగించే సిమెంట్ పరిశ్రమను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని అన్నారు. అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు వల్ల రైతులతో పాటు గొర్ల కాపరులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు మత్స్య కారులు, వివిధ వృత్తిదారులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. సిమెంట్ కంపెనీ నిర్మాణ ప్రతిపాదిత ప్రాంతంలో రైతుల చిరకాల స్వప్నం ధర్మారెడ్డి కాలువ పోతుందని దీంతో సాగులోని భూములు బీడు భూములుగా మారే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేక అశోక్ రెడ్డి, జినుకల ప్రభాకర్, కన్వీనర్ జిల్లాల పెంటయ్య, కో -కన్వీనర్ మహ్మద్ రేహాన్, పల్లపు దుర్గయ్య, ఉట్కూరి నరసింహ, ఫజల్ బేగ్, పూస బాలకిషన్, జమీరుద్దీన్, ఎండి అక్రం, కందుల హనుమంత్, పిట్టల రామ్ రెడ్డి, సుక్క శ్రవణ్ కుమార్, బోయిని ఆనంద్, గురుకు శివ, జువ్వాజి శ్రీకాంత్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉదయ సముద్రాన్ని నింపాలి ..గుండు వెంకటేశ్వర్లు

నల్గొండ, అక్షిత ప్రతినిధి :



నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఉదయ సముద్రాన్ని పూర్తి స్థాయిలో నీటితో నింపాలని తెలుగుదేశం పార్టీ నల్గొండ పట్టణ మాజీ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కలెక్టర్ లకు తెలుగుదేశం పక్షాన వారికి విజ్ఞప్తి నాగార్జునసాగర్ డ్యామ్ గేట్లు గత మూడు నాలుగు మాసాలుగా సుమారు 6 పర్యాయాలు గేట్ల ద్వారా నీటిని వదిలారు. ఇప్పటివరకు కూడా ఉదయసముద్రం పూర్తి స్థాయిలో నింపలేక పోతున్నారు. కావున ఇట్టి పానగల్ రిజర్వార్ ను పూర్తిగా నింపాలని వారిద్దరికీ విజ్ఞప్తి చేయుచున్నాము. ఈ ఉదయ సముద్రం పూర్తిస్థాయిలో నిండితే నల్గొండ జిల్లాకు పలు చెరువులు మరియు సాగు, తగు నీరు సమృద్ధిగా లభిస్తుందని మేము భావిస్తున్నాము. నల్గొండ లో ఫ్లోరిన్ శాతం కూడా ఎక్కువగా ఉన్నదీ ఆ సమస్య కూడా తొలగిపోతుందని మేము భావిస్తున్నాము. మా విజ్ఞప్తి మన్నించి పూర్తి స్థాయిలో నిండేలా చూడాలని తెలుగుదేశం పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులూ కూరెళ్ల విజయ్ కుమార్, షేక్ రసూల్, గోగుల నాగరాజు, భూతం వెంకటయ్య, తులం సత్తయ్య, అందేం తిరుపతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యాన్ని రోడ్లపై పోయొద్దు : ఎస్ఐ శ్రావణ్ కుమార్



రాయపర్తి అక్షిత ప్రతినిది

వరి పంట కోసి రైతులు వారి ధాన్యాన్ని రోడ్ల పైన అర పోస్తున్నారు దాని వలన వాహనాలపై వెళ్లే వారికి ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది కావున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై శ్రవణ్ కుమార్ రైతులను కోరారు. రైతులు రోడ్లపై ఆరబోసినటువంటి ధాన్యం దొంగతనానికి గురి అయ్యే అవకాశం ఉన్నందువల్ల ఐకెపి కేంద్రాలకు ధాన్యం చేరేంతవరకు రైతులు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

# బీసీ ప్రచార రథాలు ప్రారంభం...

### నవంబర్ 3న బీసీ గర్జనను విజయవంతం చేయాలి..బీసీ జేఏసీ

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :






మిర్యాలగూడలో ఈ నెల 3న జరుగనున్న బీసీ గర్జనను విజయవంతం చేయాలని బీసీ జెఏసి కోరింది. శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు మిర్యాలగూడ జ్యోతిబా పూలే బీసీ భవన్ దగ్గర ప్రచార రథాలు ప్రారంభించారు. ప్రచార రథాలు గ్రామ గ్రామాన బీసీల చైతన్య యాత్రగా బీసీలను ఒక దగ్గర తీసుకొచ్చే విధంగా ఈ రథాలు ఉపయోగపడతాయని బిసి జెఏసి నాయకులు అన్నారు. కో కన్వీనర్ టీ.అర్జున్ అధ్యక్షతన బీసీ జెఏసి కన్వీనర్ మారం శ్రీనివాస్, కో కన్వీనర్ కోల సైదులు ముదిరాజ్, తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ జరగబోయే బీసీ గర్జన కార్యక్రమానికి ముఖ్య నాయకులు రాష్ట్రం నలుమూలల నుండి వస్తున్నారన్నారు. జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీ వాటా బీసీలకు దక్కాలని, బీసీలకు రాజ్యాధికారం దక్కాలని, చట్ట సభల్లో బీసీలకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్లతో బీసీ మేధావులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గర్జనకు శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, ఆర్.కృష్ణయ్య, నేతి విద్యాసాగర్, జాజుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కోడెపాక కుమారస్వామి, ముత్యం వెంకన్న గౌడ్, మేకపోతుల నరేందర్ గౌడ్ తదితరులు రానున్నారన్నారు. కార్యక్రమంతో భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నామని తెలిపారు. ప్రభుత్వాలు మారిన బీసీ సరైన న్యాయం జరుగట్లేదన్నారు. బీసీలను అన్ని పార్టీలు ఓట్లేసే వారుగానే చూస్తున్నాయన్నారు. బీసీలకు రాజ్యాధికారం బీసీలంత ఏకమై పోరాటం కొనసాగిస్తామన్నారు. వచ్చే నెల 3న జరిగే సమావేశానికి మిర్యాలగూడ నియోజకవర్గం నుండి అన్ని బీసీ సంఘాలు, కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దాసరాజు జయరాజు, పి. శ్రీనివాస్ యాదవ్, సింగు రాంబాబు, సింగు కృష్ణ, మహేష్ గౌడ్, పున్న రాములు, ఈశ్వరచారి పాల్గొన్నారు.

# ఆదర్శ ఉపాధ్యాయుడు, ఉత్తమ సారధి ముచ్చ రాజిరెడ్డి...

జనగామ, అక్షిత ప్రతినిధి:

విద్యార్థులను తీర్చి దిద్దడంలో ఆదర్శ ఉపాధ్యాయునిగా రాణించి ప్రధానోపాధ్యాయునిగా పరిపాలనలో ఉత్తమ సారథిగా గుర్తింపు పొంది ఉద్యోగ విరమణ చేస్తున్న దేశాయి తండా ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముచ్చ రాజిరెడ్డి అభినందనీయులని వక్తలు కొనియాడారు. ముచ్చ రాజిరెడ్డి ఉద్యోగ విరమణ వీడ్కోలు అభినందన సభ... శనివారం మధ్యాహ్నం జనగామ జిల్లా చిల్పూర్ మండలం దేశాయి తండా పాటశాల ప్రాంగణంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న అతిథులు ఉపాధ్యాయులు, విద్యార్థులు రాజి రెడ్డి దంపతుల సేవా నిరతిని కొనియాడుతూ ప్రసంగించారు. శోభారాణి టీచర్ రాజిరెడ్డిని సభకు పరిచయం చేస్తూ ఆయన పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన విషయాలను గుర్తు చేస్తూ, విహారయాత్రలకు, ఇతర కార్యక్రమాలకు ఆర్థికంగా సహకరించి తన వేతనంలో నాల్గో వంతు పాటశాల అభివృద్ధికి విచ్చించిన దాతృత్వ గుణసంపన్నులని అన్నారు. ఈ గ్రామానికి చెందిన రాజేశ్వరి అనే విద్యార్థిని దత్తత తీసుకొని పదవ తరగతి వరకు చదివించి ప్రత్సహించారని ఇపుడు ఆ విద్యార్థిని సూర్యాపేట మెడికల్ కళాశాలలో విద్య నభ్యశిస్తున్నట్లు ఆ విద్యార్థిని స్వయంగా ప్రకటించడం పట్ల సభికులు హర్షం వ్యక్తం చేశారు. రాజిరెడ్డి శ్రీమతి అరుణ మాట్లాడుతూ సారు పట్ల మీరు చూపిన ప్రేమాభిమానాలను మర్చిపోలేని అంటూ ఈ అనుబందం ఇలాగే కొనసాగాలని కోరుకుంటు ప్రతి సంవత్సరం మా పెళ్లిరోజు ఏప్రిల్ 4 న ఏదో ఒక సేవా కార్యక్రమం నిర్వహిస్తామని ప్రకటించారు. తనకు జరిగిన సన్మానానికి స్పందించిన రాజిరెడ్డి మాట్లాడుతు తాను ఉపాధ్యాయునిగా పని చేయడానికి విద్యావేత్త చుక్కా రామయ్య ప్రభావం తనపై ఉందని అలాగే ఈ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సహకరించి ప్రోత్సహించారు కనుకనే నేను నాయకునిగా రాణించానని అన్నారు. పిల్లలు దేవుడూ చల్లని వారూ అనే నానుడి నాకు ఇక్కడ నిజమైందని అన్నారు. ఈ గ్రామం నుండి ఒక్కరినైనా డాక్టర్ గా చేయాలనే సంకల్పం రాజేశ్వరి రూపంలో నెరవేరడం నా వృత్తి జీవివనంలో మరచిపోలేని అనుభూతి అన్నారు. ఈ రోజు తనను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికిన పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడుఉపాధ్యాయులు, విద్యార్థులు, లయన్స్ క్లబ్ ల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంబర వేడుకలో అతిథులుగా కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహ రెడ్డి, లయన్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ కన్నా పరశురాములు, జిల్లా చైర్మన్ లు పి. హరికిషన్ రెడ్డి, వి. టి. శ్రీనివాస్, ఆమంచ మధుసూదన్, ఉపాధ్యాయులు మమత,నరసిహ్మయ్య, వైదూర్య, మంజుల,



అంగన్వాడీ టీచరు మాధవి, విద్యార్థులు అభిలాష్, అశ్వినీ, శివాని తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా 70 వేల రూపాయల విలువ కలిగిన విద్యార్థులకు స్కూల్ డ్రెస్ లు, పాఠశాలకు ప్రింటర్ రాజి రెడ్డి దంపతులు వితరణ చేసారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA





# 42 ఏళ్ల అమ్మాయితో అభిషేక్ బచ్చన్ ప్రేమకలాపం..!

బాలీవుడ్ స్టార్ కపుల్ అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ పర్సనల్ లైఫ్ గురించి సోషల్ మీడియాలో అనేక వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ఎక్కువగా వీరిద్దరి విడాకుల గురించే చర్చ నడుస్తుంది. మరోవైపు నటి నిమ్రత్ కౌర్ తో అభిషేక్ డేటింగ్ అంటూ మరో చర్చ తెరపైకి వచ్చింది. అయితే ఇది కేవలం రూమర్స్ మాత్రమే. ఇప్పటివరకు దీనిపై అభిషేక్, ఐశ్వర్య స్పందించలేదు. నిమ్రత్ పేరు అభిషేక్‌తో కలిపి చర్చనీయాంశం కావడంతో ఆమె గురించి చాలా విషయాలు తెలుసుకోవాలని అభిమానులు గూగుల్లో తెగ సెర్చ్ చేస్తున్నారు. ఇంతకీ ఆమె ఎవరు.. ? బ్యాక్ గ్రౌండ్ ఏంటీ అనే విషయాలపై చర్చ నడుస్తోంది. ఇక నిమ్రత్ కూడా 42 ఏళ్ల వయసులో కూడా ఒంటరిగానే ఉంది. నిమ్రత్ కౌర్ తండ్రిని కశ్మీర్‌లో తిరుగుబాటుదారులు హతమార్చారు. ఈ సంఘటన తర్వాత నిమ్రత్ కుటుంబ జీవితం పూర్తిగా మారిపోయింది. ఘటన అనంతరం నటి కుటుంబంతో సహా ఢిల్లీకి వచ్చింది. ఢిల్లీలో విద్యాభ్యాసం పూర్తి చేసిన నిమ్రత్ మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. మోడలింగ్ ప్రారంభించిన తర్వాత, నిమ్రత్‌కు చాలా ప్రకటనలలో నటించే అవకాశం వచ్చింది. నిమ్రత్ 2006లో విడుదలైన వన్ నైట్ విత్ ది కింగ్ చిత్రంలో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. కానీ 2012లో విడుదలైన 'పెడ్లర్స్' సినిమా ఈ నటికి పాపులారిటీని తెచ్చిపెట్టింది. ఎన్నో సినిమాల్లో నటించిన ఈ భామకు 'లంచ్‌బాక్స్' సినిమాతో మరింత గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత అభిషేక్ బచ్చన్‌తో కలిసి 'దసవి' సినిమాలో ముఖ్య పాత్ర పోషించింది. సినిమాలో అభిషేక్ భార్య పాత్రలో నిమ్రత్ నటించింది. అప్పటి నుంచే వీరిద్దరీ మధ్య రిలేషన్ మొదలైనట్టు టాక్.



# నా విలువను పెంచదు..పీఆర్ ఏజెన్సీపై సాయి పల్లవి కామెంట్స్

ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న భామల్లో ఒకరు సాయి పల్లవి. ఈ బ్యూటీ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి అమరన్. శివకార్తికేయన్ నటిస్తోన్న ఈ చిత్రం అక్టోబర్ 31న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. సాధారణంగా బాలీవుడ్ సెలబ్రిటీలు తమ స్టార్‌డమ్, మార్కెట్‌ను పెంచుకునేందుకు పీఆర్ ఏజెన్సీలను పెట్టుకుంటారని తెలిసిందే. అమరన్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న సాయిపల్లవి బీటౌన్‌లో పీఆర్ మాఫియా గురించి చెప్పుకొచ్చింది. తన ఇమేజ్‌ను పెంచుకోవడానికి పీఆర్ ఏజెన్సీ ఆఫర్‌ను తిరస్కరించిందట సాయిపల్లవి. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. బాలీవుడ్‌కి చెందిన ఓ వ్యక్తి ప్రొఫెషనల్‌గా నా ఇమేజ్‌ను మరింత పెంచుకునేందుకు ఏజెన్సీ అవసరమా..? అని అడిగాడు. అలా చేస్తే నేను లైమ్‌లైట్‌లో ఉంటా. అందరూ నా గురించి మాట్లాడతారని అతడు చెప్పాడు. నేను మాత్రం వద్దని చెప్పాను. ఎందుకంటే పీఆర్ ఏమీ ఇవ్వదు.

# సినిమా చూసి నటుడిని కొట్టిన మహిళ

శఅంజన్ రామచంద్ర, శ్రావణి హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం చిత్రం లవ్ రెడ్డి . గత వారం థియేటర్లలోకి వచ్చి మంచి ప్రేక్షకుల నుంచి సూపర్ పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. ముఖ్యంగా సినిమాలో హరో హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ, క్లైమాక్స్ మూవీ చూసిన ప్రతి ప్రేక్షకుడిని బాగా ఆకట్టుకున్నాయి. అయితే సినిమాకు అనుకున్నంత బజ్, ఓపెనింగ్స్ అభించకపోవడంతో బ్లాక్ బస్టర్ బట్ ఫెయిల్యూర్ మీట్ అని ఈవెంట్ పెట్టి టాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయ్యారు. సినిమా బావుందని చూసిన వారంతా చెబుతున్నారని కానీ ప్రేక్షకులను రీచ్ కావట్లేదంటూ తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఈ పెయుల్యర్ ఈవెంట్ వార్త, టీమ్ అవేదన కాస్త వైరల్ అవడం.. ఈ విషయం మన రెబల్ స్టార్ ప్రభాస్ దృష్టికి వెళ్లడంతో ఆయన స్పందించి తన సోషల్ మీడియాలో లవ్ రెడ్డి సినిమా రివ్యూస్ వింటున్నాను ఆల్ ది బెస్ట్ మేకర్స్ అని పోస్టు పెట్టడంతో సినిమాకు కాస్త మైలేజ్ కూడా దొరికింది.



# 15 ఏళ్లకే హీరోయిన్ ఎంట్రీ


## మొదటి సినిమానే ఓ సెన్సేషన్



సినీరంగుల ప్రపంచంలోకి బాలనటిగా అడుగుపెట్టి ఆ తర్వాత టాప్ హీరోయిన్ గా ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. హిందీలో అనేక చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా మెరిసిన ఈ బ్యూటీ.. ఆ తర్వాత కథానాయికగా తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇంకేముంది తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ మంచి పాపులారిటిని సంపాదించుకుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆ హీరోయిన్ చాలా స్పెషల్.. చైల్డ్ ఆర్టిస్టుగా తన నటనతో ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఆ తర్వాత కథానాయికగా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అందం, అభినయంతో తొలి సినిమాతోనే బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ అయ్యింది. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. కానీ ఆ తర్వాత మాత్రం ఈ బ్యూటీకి సరైన బ్రేక్ రాలేదు. దీంతో తెలుగులో ఆఫర్స్ తగ్గిపోయాయి. 15 ఏళ్లకే చిత్ర పరిశ్రమలో హీరోయిన్‌గా మెరిసిన ఆ తార ఎవరో తెలుసా.. తనే హన్సిక మోత్వాని. అల్లు అర్జున్ నటించిన దేశ ముదురు సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో ఒక్కసారిగా హన్సిక పేరు మారుమోగింది. ఆ తర్వాత బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంది. స్టార్ స్టేటస్ రాకపోయినా జనం గుండెల్లో స్థానం సంపాదించుకుంది హన్సిక. ఆమె నటనకు టాలీవుడ్ ప్రేక్షకులు ఫిదా అయ్యారు. టాలీవుడ్, కోలీవుడ్‌లో ఓ వెలుగు వెలిగిన ఈ ముద్దుగుమ్మ పలు హిట్ చిత్రాల్లో నటించింది. కానీ కొన్నాళ్లుగా ఈ బ్యూటీకి తెలుగులో ఆఫర్స్ రాలేదు. దీంతో కేవలం ఓటీటీలో పలు వెబ్ సిరీస్ చేస్తూ బిజీగా ఉంటుంది. కెరీర్ మధ్యలోనే తన స్నేహితుడి సోహైల్ ఖతురియాను వివాహం చేసుకుంది. పెళ్లి తర్వాత కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్న హన్సిక..సొంతంగా యూట్యూబ్ ఛానెల్ కూడా స్టార్ట్ చేసింది.. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు తాజా ఫోటోలను, అభిమానులతో పంచుకుంటుంది. మె షేర్ చేసిన కొన్ని ఫోటోలు వైరల్ అవుతున్నాయి. పెళ్లి తర్వాత హన్సిక తన లుక్‌ను పూర్తిగా మార్చుకుని మరింత అందంగా మారింది. గతంలో హన్సిక గురించి అనేక విమర్శలు వచ్చాయి. హన్సిక హార్మోజ్ ఇంజక్షన్ వేసుకుందని జోరుగా వార్తలు వచ్చాయి. కానీ వాటిపై క్లారిటీ ఇచ్చింది. నాపై వచ్చిన ఆరోపణలు నన్ను చాలా బాధించాయని హన్సిక తెలిపింది.



## పక్షం రోజుల్లో పుట్ వేర్ షాప్ తొలగించాలి




మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ పట్టణంలో నడి బోడ్డున ఉన్న అక్రమ, అనుమతి లేని ఫుట్ వేర్ షాపు నిర్మాణాన్ని 15 రోజుల్లో తొలగించాలని లేకుంటే చట్టపర చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ శనివారం జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొన్నారు. సర్వే నంబర్ 992లో ఎసిసి, ఐరన్ రేకులతో అనుమతి లేకుండా, అక్రమంగా నిర్మించిన చెప్పుల దుకాణం అద్దెకు ఇచ్చిన భూ భాగస్వాములకు దుకాణం నిర్వహిస్తున్న వారికి, ఈ నెల 19న నోటీసులు అందజేశారు. 7 రోజుల్లో సమాధానం ఇవ్వాలని కోరారు. అయితే సరైన సమాధానం రాలేదని అందుకే తుది నోటీసు ఇచ్చామని కమిషనర్ అన్నారు. సంతృప్తికర సమాధానం ఇవ్వకుంటే దుకాణంపై తుది నోటీసు ఇచ్చామని కమిషనర్ అన్నారు. నోటీసు అందిన 15 రోజుల్లో అనుమతి లేని, అక్రమ నిర్మాణం తొలగించకుంటే ఈ తుది నోటీసుకు స్పందించకుంటే సెక్షన్ 178 మున్సిపల్ యాక్టు 2019 కింద ఎలాంటి నోటీసు ఇవ్వకుండా చర్యలు తీసుకుంటామని నోటీసులో హెచ్చరించారు. నోటీసులను భూమి భాగస్వాములు మున్సిపల్ కౌన్సిలర్ ఉదయ భాస్కర్, జి. సైదిరెడ్డిలకు అందజేశామని తెలిపారు. భూమి రెవిన్యూ అధికారులు చూస్తారని తమ సబ్జెక్టు కాదని ఆయన అన్నారు.

## నీర్మాణ పనుల్లో వేగం పెంచండి: బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే



వరంగల్, అక్షిత బ్యూరో:

ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ (ఐ వి ఎన్ ఏం) నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ కూరగాయల మార్కెట్ సమీపం లో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించి ఇప్పటి వరకు పూర్తి చేసిన పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని నిర్మిత ప్లాన్ ను పరిశీలించి ఇంకా ఎంత శాతం పనులు పూర్తి కావాలో అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఎనుమాముల మార్కెట్ కార్యదర్శి నిర్మల ఈ ఈ శ్రీనివాస్ డి ఈ రాజ్ కుమార్ పండ్ల వ్యాపారుల సంఘం అధ్యక్షులు వెల్దె సాంబయ్య ప్రధాన కార్యదర్శి చెన్న మల్లు, కోశాధికారి వెల్దె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల కోలాట ప్రదర్శన





మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ 31వ వార్డులో నిర్వహించిన కోలాట ప్రదర్శన కార్యక్రమాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం మహిళల కోలాట ప్రదర్శన వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోలాటాలు ఆడటం వలన ఆహ్లాదంతో పాటు ఆరోగ్యం కూడా లభిస్తుందని అన్నారు. కోలాట ప్రదర్శన చేసిన మహిళలందరికీ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు ఎస్కే జావేద్, దేశిధి శేఖర్ రెడ్డి, సక్కుబాయి, నాయకులు బాలు, గిరిధర్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగ్స్, బుక్స్ ట్రైనింగ్ లెర్నర్ కిట్ పంపిణీ.......

యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి ః

భువనగిరి పట్టణంలో ఉదిత వోకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బోస్ స్కిల్ ఇండియన్ బ్రిడ్జ్ సెంటర్ బెంగళూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి నైపుణ్య శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కె.ధనుంజనేయులు హాజరై విద్యార్థులకు బ్యాగులు, బుక్స్ ట్రైనింగ్, లెర్నర్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రిడల అధికారి కె. ధనుంజనేయులు మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా తను చదువుకున్న చదువుతోపాటు నైపుణ్య శిక్షణ లో, అడ్వాన్స్ టెక్నాలజీ కోర్స్ లు ఆటోమోటివ్, కంప్యూటర్, నర్సింగ్ ట్రైనింగ్ సాఫ్ట్ స్కిల్స్ పై ఇతర కోర్సులలో శిక్షణ పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చేగూరి రమణ, వాసు, ఉదిత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు పాశం అలివేలు జనార్దన్, ట్రైనింగ్ టీచర్స్ నవీన్ సురేంద్ర, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.




# సతీష్, నర్సిరెడ్డి, కుటుంబాలకు అండగా ఉంటా..





## తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి





కొడంగల్,అక్షిత ప్రతినిధి :

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు స్వర్గీయ సతీష్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సతీష్ తల్లిదండ్రులు, భార్యా పిల్లలతో పాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు.కాగా మద్దూర్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు సతీష్ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా మద్దూరుకు చేరుకొని సతీష్ స్వగృహంలో నిర్వహించిన దశ దినకర్మ కార్యక్రమానికి హాజరయ్యారు. సతీష్ కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ భార్య సంగీత తన ఇద్దరు కుమారులు వీరేష్, ఆదిత్య ల ఉన్నత చదువులకు సాయం చేయాలని సీఏం ను కోరగా అందుకు సీఎం సానుకూలంగా స్పందించారు. జాతీయస్థాయిలో వాలీబాల్ పోటీలలో ప్రతిభ చాటిన సతీష్ తమ్ముడు మణికంఠ తనకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశం ఇప్పించాలని రెజూమ్ ను సీఎం రేవంత్ రెడ్డికి అందజేయగా పరిశీలించాలని కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి ని సీఎం ఆదేశించారు. అలాగే సతీష్ సోదరి వీరమణి బిడిఎస్ పూర్తి చేసిన తన కొడుకుకు ఉద్యోగ అవకాశం కల్పించాలని సీఎం కు విన్నవించారు. సతీష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు. అనంతరం వికారాబాద్ జిల్లా బొంరాస్పెట్ మండలం రేగడిమైలారం లో ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీ:శే నర్సి రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి అనంతరం బై రోడ్డు నుంచి కోడంగల్ చేరుకొని హెలి ఫ్యాండ్ ద్వారా హైదరాబాద్ బయలుదేరిన సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిడి శ్రీహరి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ గరిమానరుల, జోగులాంబ గద్వాల జోన్ -7 డి ఐ జి ఎల్.ఎస్. చౌహాన్ , జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, మద్దూరు జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు



### విద్య, వైద్యంపై దృష్టి

### బడులు, ఆసుపత్రుల తనిఖీ

### మౌలిక వసతుల కల్పనకు కృషి

నల్గొండ, అక్షిత ప్రతినిధి :

ఆయనకు చదువు అంటే ఇష్టం. చదువుకుంటే జీవితాలలో మార్పు వస్తుందన్నది ఆయన ప్రగాఢ విశ్వాసం. చిన్నప్పటినుంచే విద్యార్థులు బాగా చదివి ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుంటే, సమాజంలో మంచి పౌరులుగా తయారవుతారని ఆయన నమ్మకం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరూ బాగా చదువుకోవాలని ఆయన తపన. ఎందుకంటే తాను సైతం ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇప్పుడు సమాజంలో ఒక ఉన్నత స్థానంలో ఉన్నాడు కాబట్టి చదువు విలువ ఆయనకు బాగా తెలుసు. ఆయన మరెవరో కాదు మన నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి.

### నిత్యం పరిపాలన వ్యవహారాలలో బిజీగా

ఉండే జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి జిల్లాకు వచ్చిన వెంటనే విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే తను ఎక్కడ పర్యటనకు వెళ్లినా తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రులను, పాఠశాలలను తనిఖీ చేయడం ఆయన అలవాటు చేసుకున్నారు.ఈ క్రమంలో గత నెల 24 న నల్గొండ జిల్లా కేంద్రంలోని బోయవాడలో ఉన్న ప్రభుత్వ పట్టణ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. ఆరోజు ఆయన పాఠశాలను సందర్శించినప్పుడు పాఠశాలలో పెచ్చులూడిపోయి ,రంగులు వెలిసిపోయి, వైర్లు వేలాడుతూ, కిటికీల పక్కనే ఉన్న ముళ్ల పొదలు ,టాయిలెట్ నీరు బయట పారుతూ, కిచెన్ సరిగా లేక, క్లాస్ రూమ్ లలో సరైన బెంచీలు, వసతులు లేక, అలాగే విద్యార్థులకు యూనిఫామ్, చదువుకునేందుకు పుస్తకాలు,దుప్పట్లు లేని సమస్యలు దర్శనమిచ్చాయి. అంతేకాక భోజనం సైతం నాణ్యతగా లేక, మెనూ ప్రకారం భోజనం లేక విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా ఆ రోజు విద్యార్థులే జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇవన్నీ చూసి చలించిపోయిన జిల్లా కలెక్టర్ తక్షణమే పాఠశాల పరిస్థితులలో మార్పులు రావాలని, పాఠశాలకు మరమ్మతులు చేపట్టాలని, టాయిలెట్లు మరమ్మతులు చేయించడమే కాకుండా, వేలాడుతున్న వైర్లను సరిచేసి ట్యూబ్ లైట్లు,ఫ్యాన్లు ఏర్పాటు చేయించి, కలర్లు వేయించి విద్యార్థులకు సరిపడా భోజనం ఏర్పాటు చేయాలని, బట్టలు, పుస్తకాలు వెంటనే ఇవ్వాలని విద్యాశాఖ అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. వీటిని అమలు చేయకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. విద్యార్థులకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు, పాఠశాల పనులను పర్యవేక్షించే బాధ్యతను తన సీసీకి అప్పగించారు. తాను ఇచ్చిన హామీ ఎంతవరకు అమలు అయ్యిందో తెలుసుకునేందుకు తిరిగి జిల్లా కలెక్టర్ శనివారం బోయవాడ పట్టణ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేశారు.అయితే గత నెలకి, ఈ నెలకు పాఠశాల రూపు రేఖలు మారిపోయాయి. పాఠశాలలో అడుగుపెట్టినప్పటి నుండి అన్ని వైపులా మార్పు స్పష్టంగా కనిపించింది. మధ్యాహ్న భోజనం సమయంలో తనికి వెళ్లిన జిల్లా కలెక్టర్ విద్యార్థులతో భోజనం గురించి ఆరా తీయగా, గతంలో కంటే ఇప్పుడు భోజనం బాగా పెడుతున్నారు అన్న సమాధానం విద్యార్థుల నుంచి వచ్చింది .అంతేకాక పాఠశాలలోని అన్ని తరగతి గదులు ,పై అంతస్తులోని హాలు మరమ్మతులు చేయించడమే కాకుండా, వైర్లు సరి చేయించి అన్ని గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు వేయించడం, రంగులు వేయించడం, అలాగే టాయిలెట్స్ మరమ్మతులు చేయించి వంటగది అన్ని శుభ్రంగా ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. తాము అడిగిన వెంటనే అన్ని సౌకర్యాలు కల్పించి బాగా చదువుకునేందుకు అవకాశాలు కల్పించిన



జిల్లా కలెక్టర్ కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా పాఠశాలలో ఏవైనా మరమ్మతులు చేపట్టాల్సి ఉంటే చేయాలని, విద్యార్థులు చదువుకునేందుకు అన్ని రకాల సౌకర్యాలు ఉండాలని ,అప్పుడే వారు బాగా చదువుకొంటారని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

రక్తదానం చేసి మరో ముగ్గురి ప్రాణాలు కాపాడుదాం



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

AKSHITHA NATIONAL DAILY

15th Anniversary

తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 27 అక్టోబర్ 2024 పేజీలు : 8


# రక్తదానం మహాదానం



వార్త 2లో



## హైకోర్టు న్యాయమూర్తి భీంపాక నగేష్ కలిసిన బొబ్బిళ్ళపాటి బాబురావు

వార్త 8లో



## బీజెపి ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చెయ్యాలి - గంగాడి కృష్ణా రెడ్డి

వార్త 8లో




## పోలీసు అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

వార్త 2లో

### కేంద్ర ప్రభుత్వ విధానాలపై

## ఉద్యమించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



వార్త 2లో



## మహిళా సంఘాల బలోపేతానికి ఇందిరా మహిళాశక్తి

వార్త 8లో

# ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం.. ఎమెల్సీ..

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దుండిగల్ పురపాలక పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంఘ సభ్యులు శనివారం శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పల్లి కౌన్సిలర్. నర్సింగం భరత్ కుమార్ ప్రజాప్రతినిధులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..



## టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా చామల ఎంపిక కావడం హర్షనీయం!

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా నియామకం కావడం పట్ల జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎక్స్ ఎంపిటిసి తాటిపాముల శేఖర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం రామన్నపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో అత్యధిక మంది చేనేత కార్మికుల కుటుంబాలు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో జీవనం సాగిస్తున్నారని. స్థానిక పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డికి టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ



సంప్రదింపుల కమిటీలో సభ్యుడిగా నియామకం కావడం వల్ల చేనేత కార్మికులకు సంబంధించిన అనేక సమస్యలు నేరుగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే సువర్ణ అవకాశం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని చేనేత కార్మికులకు అనేక ప్రయోజనాలు జరిగే అవకాశం ఉన్నదనీ,చేనేత వస్త్రాలపై ఉన్న జీఎస్టీ ని రద్దు చేయించే అవకాశం లభించింది తెలిపారు. త్వరలో రామన్నపేట మండలానికి చెందిన చేనేత కార్మికులతో ఎంపీ ని కలిసి క్షేత్రస్థాయిలో చేనేత కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు. చామల కిరణ్ కుమార్ రెడ్డికి కేంద్ర టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా నియామకం కావడానికి సహకరించిన పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర టెక్స్టైల్ మంత్రి గిరిరాజ్ సింగ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రక్తదానం మహాదానం

### సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రాణాపాయ స్థితి, అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావడం అభినందనీయమని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ అన్నారు. పోలీస్ అమరుల వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ పోలీసు సబ్ డివిజన్ ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరాన్ని స్థానిక ఎంవిఆర్ ఫంక్షన్ హాలులో శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ రక్తడానంతో ప్రాణాలు కాపాడిన వారవుతారని అన్నారు.డిఎస్పి కె.రాజశేఖర్ రాజుఎల్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది, పట్టణ పరిధిలోని యువత శిబిరంలో రక్తదానం చేసినట్లు తెలిపారు. నల్లగొండ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరంలో మొత్తం 106 మంది రక్తదానం చేసినట్లు పేర్కొన్నారు. శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సందర్శించి రక్త దానం చేసి అమరులకు నిజమైన నివాళి ఆన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ వన్, టూ టౌన్ సిఐలు కోట కరుణాకర్, పి.నాగార్జున, మిర్యాలగూడ రూరల్, హాలియా, నాగార్జునసాగర్ సిఐలు కె.వీరబాబు, సీఐ జనార్ధన్, బీసన్న, ఎస్ఐలు పాల్గొన్నారు.



## వినతి పత్రాన్ని తిరస్కరించిన ఎక్సైజ్ కానిస్టేబుల్

చేర్యాల అక్టోబర్ 26 అక్షిత ప్రతినిధి: చేర్యాల పట్టణ మరియు ఆయా గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా ఏరులై పారుతున్న మద్యం, ఉదయం 5 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు బెల్ట్ షాపుల ద్వారా యువత మద్యానికి బానిసలై కుటుంబంలో గొడవలు సృష్టించి వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, ఇలాంటి విషయాలను గమనించిన నాయకులు శనివారం ఎక్సైజ్ కార్యాలయ సీఐ శ్రీధర్ కు కివినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన చేర్యాల పట్టణ నాయకులు అంబటి అంజయ్య గౌడ్, జహీరుద్దిన్, బండి శ్రీనివాస్ గౌడ్, బసవరాజు రాజులు ఎక్స్ఛేంజి కార్యాలయం కు వెళ్లేసరికి అందుబాటులో సిఐ లేనందున, డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ వినతిపత్రం తీసుకోనందున వెనుదిరిగిన నాయకులు. అనంతరం ఈ విషయంపై మీడియాతో నాయకులు మాట్లాడుతూ పట్టణ మరియు గ్రామాల్లో గల్లి గల్లి కి బెల్ట్ షాపుల ద్వారా ఏరులై పారుతున్న మద్యానికి యువత బానిసై వారి జీవితాలను నాశనం అవుతున్నాయని ఉద్దేశంతోనే, బెల్ట్ షాపులను అరికడుతూ యువతను కాపాడాలని, వినతి పత్రం ఇవ్వడానికి ఎక్స్ఛేంజ్ కార్యాలయానికి వెళితే సీఐ లేనందున, డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ వినతి పత్రం తీసుకోలేదు, ఎందుకు తీసుకోరు అని అడగగా, మాపై అధికారి సూచన మేరకు మేము పనిచేస్తాము అని కానిస్టేబుల్ తిరిగి జవాబు ఇచ్చారని నాయకులకు తెలిపారు. వినతి పత్రాన్ని తిరస్కరించిన వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.



# కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలి

### సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిఅన్నారు. శనివా రం నాడు మండల కేంద్రంలోని వివిఎస్ గార్డెన్స్ లో సీపీఎం మాడ్గులపల్లి మండల మహాసభ సీనియర్ నాయకులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి,తంగెళ్ల నాగమణి అధ్యక్షతన జరిగాయి.ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అధికారంలోకి వచ్చిన గత పదేండ్ల కాలంలో పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైన లౌకికతత్వ వ్యతిరేక కార్యకలాపాలను చేపడుతుందని అన్నారు.దేశంలో ప్రస్తుతం లౌకిక తత్వ భావన లేకుండా బీజేపీ పార్టీ మతతత్వ పోకడలను అవలంబిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి ప్రజల పైన భారాలు మోపుతుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో పూర్తిగా విఫలమైందన్నారు. మహిళలపైన, దళితులపైన దాడులు జరుగుతున్న ప్పటికీ ప్రధాని మోడీ నోరు విప్పకపోవడం బాధాకరమైనటువంటి అంశం అన్నారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం దాదాపు 8 రాష్ట్ర ప్రభుత్వాలను అక్రమంగా పడగొట్టిందన్నారు.రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. రాజ్యాంగంలో ఉన్నటువంటి లౌకిక తత్వ భావనను పెంపొందించాలన్నారు.బిజెపియేతర రాజకీయ నాయకుల పై దర్యాప్తు సంస్థలను ఉపయోగించి కక్ష సాధింపు చర్యలు చేపడుతుందన్నారు. సుప్రీంకోర్టు మరియు పార్లమెంటును కూడా వారికి అనుకూలంగా మార్చుకున్నారన్నారు. జర్నలిస్టులు, మేధావులపై దాడులు నిర్బంధాలు చేయిస్తూ అణిచివేతలకు గురి చేస్తున్నారన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి 6 గ్యారంటీల అమలు అంశంతో వచ్చిందన్నారు. ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలోఅమలు చేయాలని డిమాండ్ చేశారు.గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అహంకారపూరితమైన చర్యల వల్లనే అధికారం కోల్పోయిందన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అటువంటి తప్పిదాలు చేయకుండా ఇచ్చిన హామీలను,ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. అనంతరం సిపిఎం పార్టీ మాడ్గులపల్లి మండల నూతన కమిటీని 17 మందితో ఎన్నుకున్నారు.మండల కార్యదర్శిగా మూడోసారి రొండి శ్రీనివాస్ ను మరియు మండల కమిటీ సభ్యులుగా పుల్లెంల శ్రీకర్,గడగోజు వెంకటాచారి,ఎర్ర కన్నయ్య, పతాని శ్రీను,బొమ్మకంటి అంజయ్య, ఊరుగొండ శ్రీను, బొంగర్ల వెంకటయ్య, అయితగోని విష్ణు, కేసాని లక్ష్మయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్దన,ప్రజా సంఘాల భాద్యులు,అన్ని గ్రామాల నుండి తరలి వచ్చిన శాఖా కార్యదర్శులు పార్టీ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి.

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ప్రజల మాన ప్రాణాలను కాపాడడానికి తమ జీవితాలను పణంగా పెట్టిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని పౌరులు సమాజ సంరక్షణకు కంకణబద్ధులు కావాలని రామన్నపేట ఎస్ ఐ మల్లయ్య అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం విద్యార్థులకు వ్యాస రచన పోటీలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ ఐ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి సమాజంలో అనేక రుగ్మతలు తిష్టవేసి యువతను, మహిళలను, విద్యార్థులను చెడుదారి పట్టించి, వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ మహమ్మారి నేటి సమాజంలోవిలయతాండవం చేస్తుందని, విద్యార్థులతో పాటు యువ తను బలిపశువులు చేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ పెద్దలు అప్రమత్తంగా ఉండి విద్యార్థుల జీవితాలను సంరక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ పాల్గొన్నారు

# ప్రభుత్వ హాస్పిటల్‌లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

## సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

పేదవారికి ప్రభుత్వ హాస్పిటలలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శనివారం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకం తో ప్రభుత్వ హాస్పిటల్ కి వస్తున్నారని వారి నమ్మకాన్ని నిజం చేసేలా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ప్రభుత్వ హాస్పిటల్ లో సేవలు అందించాలనిసూచించారు.మాత శిశు సంరక్షణ కేంద్రం పరిశీలించి ప్రసవాలు రోజు వారీగా, నెల వారీగా ఎన్ని అవుతున్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.మాత శిశు సంరక్షణ కేంద్రానికి వచ్చే పెషేంట్స్ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు.ప్రసూతి కోరకు తీసుకొచ్చిన ఆశ కార్యకర్తలతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న సేవల గురించి అడిగితెలుసుకున్నారు.తదుపరి ఎమర్జన్సీ చైల్డ్ కేర్ సెంటర్ ను పరిశీలించి తక్కువ బరువు తో పుడుతున్న బేబి లకు ,పచ్చ కామెర్లు వచ్చిన బేబీ లకు , నెలలు రాకముందు పుట్టిన బేబీ లకు అందిస్తున్న చికిత్స లను సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు.అలాగే ఊపిరితిత్తులలో నిమ్ము తో ఇబ్బంది పడుతున్న మరియన్న తో కలెక్టర్ మాట్లాడి వైద్య సేవలు అందించాలని సిబ్బంది కి సూచించారు.ఒపీ, ఐపీ రిజిస్టర్లు, సిబ్బంది హాజరు కి సంబందించిన రిజిస్టర్లనిపరిశీలించారు.సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకి వైద్య సేవలు అందించాలని అన్నారు.రోగ నిర్ధారణ పరీక్షలు చేసే టి హబ్ సెంటర్ ని , సెంట్రల్ డ్రగ్ సెంటర్,ఫార్మసి స్టోర్ లను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకొని అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని లేని వాటిని ముందుగానే తెప్పించుకోవాలని ఆదేశించారు. మందులు లేవు చెప్పకూడదని లోని వాటిని వెంటనే తేప్పించాలని అన్నారు.జి జి హేచ్ ఆవరణలో నిర్మిస్తున్న నూతన బిల్డింగ్ ని కలెక్టర్ పరిశీలించారు. కూలీలను ఎక్కువ గా ఏర్పాటు చేసుకొని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చేలాగా కృషి చేయాలని కాంట్రాక్టర్ కి సూచించారు.ఈ కార్యక్రమం లో రెసిడెన్సీ మెడికల్ ఆఫిసర్ డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సంధ్య, డాక్టర్ ప్రశాంతి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణపై అవగాహన కల్పన

**-జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

స్థానిక సంస్థలలో వెనుకబాటుతనంపై నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం పట్ల అవగాహన కల్పిస్తున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి తెలిపారు.శనివారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి కలెక్టరేట్ లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో జిల్లాలో ఉన్నటువంటి బిసి ఎంబిసి కుల సంఘ నాయకులకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థలలో వెనుకబాటుతనం యొక్క స్వభావం ప్రభావాన్ని సమకాలీన క్షుణ్ణమైన అనుభవపూర్వక విచారణను నిర్వహించడానికి ప్రత్యేక బిసి కమీషన్ ఏర్పాటు చేశారని తెలిపారు.బీసీ కమిషన్ చే నవంబర్ 5 న ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వర్గం వారు వారి అభిప్రాయాలు సమస్యలను ఆరు సెట్లలో వెరిఫికేషన్ ఆఫిడవిట్ తో పాటుగా (రూ.20/- నాన్-జ్యుడీషియల్ స్టాంపు పేపరుపై) తెలుగు లేదా ఆంగ్లం ఏదైనా భాషలో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమీషన్ వారికి అందజేయాలని తెలిపారు.ఈ అవగాహన సమావేశంలో బీసీ సంఘ నాయకులు మామిడి వేంకటేశ్వర్లు వీరమల్ల ఊర్మిళ లింగయ్య గౌడ్ పెళ్లూరి విజయ్ కుమార్ పెరుగు వెంకటరమణ యాదవ్ గద్దె వెంకటరామయ్య ఆకుల గాంధీ పల్లెపు సోమరాజు షేక్ షకీనా డా.కేవి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ నర్సిరెడ్డి కి అతిథి అధ్యాపకుల సమస్యల పై వినతిపత్రం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం డిగ్రీ కళాశాల అతిధి అధ్యాపకులకు 42000/- మూల వేతనం తో 12 నెలలు జీతం అందించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగువల్లి నర్సిరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో రెన్యువల్ మరియుబదిలీ వల్ల డిస్టర్బ్ అయిన అతిధి అధ్యాపకులకు ఖాళీ ఉన్న చోట కు సర్దుబాటు చేయాలన్నారు.10,00,000 ప్రమాద మరియు ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.4 నెలల పెండింగ్ జీతాలువిడుదల చేయాలని కోరారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉన్నత విద్య కమీషనర్ దృష్టికి తెలియజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.రాబోయే ఉమ్మడి ఖమ్మం-వరంగల్-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో అతిధి అధ్యాపకులు కూడా వోట్ హక్కు కల్పించేవిదంగా కృషిచేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల కళాశాలలో పని చేస్తున్న 33 మంది అతిధి అధ్యాపకులు పాల్గొన్నారు. శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి కి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిధి అధ్యాపకుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# వడ్ల కొనుగోలు కేంద్రాలు సందర్శించిన...! జిల్లా వ్యవసాయ అధికారి రామారావు...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి రామ రావు నాయక్ బచ్చన్నపేట మండలంలోని వడ్ల కనుగోలు కేంద్రాలని సందర్శించారు... మండలంలోని ఇటిక్యాల పల్లి, రామచంద్రాపూర్, కొన్నే, పడమటి కేశవాపూర్, నాగిరెడ్డిపల్లి, గంగాపూర్, ఆలింపుర్ వడ్ల కొనుగోలు కేంద్రాలని పరిశీలించి, సెంటర్ ఇన్చార్జిలకు కొనుగోలు... తొందరగా జరిగేలా చూడాలన్నారు... అలాగే కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు..కల్పించాలని సెంటర్ ఇన్చార్జిలకు తెలిపారు. తార్పాలిన్లను, ప్యాడి క్లినర్ అందుబాటులో ఉంచాలని, రైతులకు అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించాలని సెంట్రించార్జిలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విద్యాకర్ రెడ్డి, పిఎసిఎస్ సీఈఓ బాలస్వామి, ధాన్యం కొనుగోలు సెంటర్ల నిర్వాహకులు ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సి.ఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జీ మంత్రి శ్రీధర్ బాబు లఆదేశాల మేరకు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడతాం..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి. శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి ని కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.శేరిలింగంపల్లి నియోజ కవర్గ మంజీరా పైప్ లైన్ మరియు హఫీజపేట్/ మాదాపూర్/గచ్చిబౌలి/ లింగంపల్లి/ చందానగర్/మియాపూర్ డివిజన్ పరిధిలోని మా దృష్టికి వచ్చిన కాలనీ,బస్తిలల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పక్క ప్రణాళికలు సిద్ధం చేయాలని జోనల్ కమీషనర్ ని ఈ సందర్భంగా కోరడం జరిగింది.. ఇం చార్జ్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశనిర్దేశంలో ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు నాయకత్వంలో అభివృద్ధి పనులు చెప్పటడం జరిగుతుందని,శేరిలింగంపల్లి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి పక్క ప్రణాళికతో ముందుకు సాగుతుందని తెలిపారు..



# సామాజిక చైతన్య వేదికలు గ్రంధాలయాలు

## మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి

కోదాడ అక్షిత ప్రతినిధి



గ్రంథాలయాలు సామాజిక చైతన్య వేదికలని వాటిని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా వంగవీటి రామారావు నియామకమైన సందర్భంగా శనివారం కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన వారి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామారావు ఎంతో కాలంగా నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పార్టీ బలోపేతానికి విశిష్ట సేవలందించారని వారి సేవలకు తగిన గుర్తింపుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి రావడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. అందరి సహకారంతో గ్రంథాలయాలను అభివృద్ధి చేసి కోదాడ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికితన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, వేనేపల్లి శ్రీనివాసరావు, బొల్లు రాంబాబు, రఘువర ప్రసాద్, గద్ద నరసయ్య, విద్యాసాగర్, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

# సి.సి రోడ్ నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీకాంత్



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్ కాలనీలో నూతనంగా సి.సి రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలసి పరిశీలించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ కృషి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించినటువంటి సి.సి రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించడం జరిగిందని, కృషి నగర్ కాలనీ అభివృదికి కృషి చేస్తామని, కాలనీలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయశక్తుల కృషి చేస్తానని, కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు డ్రైనేజి,మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, పి.ఎ.సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు విడతల వారిగా అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు చిలుకూరి శ్రీనివాస్ , వంశి క్రిష్ణ రెడ్డి , పాపి రెడ్డి , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్ ఫీజు విడుదల చేయాలని ఎమ్మార్వో కు ఎస్ఎఫ్ఐ వినతి

కొమురవెల్లి అక్టోబర్ 26 అక్షిత న్యూస్:



పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని శనివారం ఎస్ఎఫ్ఐ కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8000 కోట్ల రూపాయలు గత ఆరు సంవత్సరాలు గా పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ఇప్పుడు ఉన్న కొత్త ప్రభుత్వం పది నెలలు గడుస్తున్నా స్కాలర్షిప్ల ఫీజు బకాయిలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నందున, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కళాశాల యాజమానులు ఇబ్బంది గురి చేస్తూ ముందుగానే డబ్బులు వసూలు చేస్తున్నారని, డబ్బులు కట్టలేని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్కాలర్షిప్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని, లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తాడూరు విక్రమ్, మండల నాయకులు సమీర్, రాఘవ, చందు, సమీర్ఖ్, కైలాష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల కుటుంబానికి సియస్సి కేంద్రం టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల చెక్కు అందజేత

గరిడేపల్లి అక్షిత ప్రతినిధి

మండలం కు చెందిన లింగం వీరమ్మ మరియు మీసాల ముత్తయ్య మండల కేంద్రంలో ఉన్న కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవడం జరిగింది. ఇటీవల ఇరువురు అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం రోజు గరిడేపల్లి మండల కేంద్రం లోని కామన్ సర్వీస్ సెంటర్ లో గరిడేపల్లి అగ్రికల్చర్ అధికారి త్రివేణి చేతుల మీదుగా ఇరువురి బాధిత కుటుంబాలకు 2 లక్షల చొప్పున చెక్ అందజేయడం జరిగింది. తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ టాటా ఏఐఏ ఆర్ ఎం పోలిశెట్టి సైదులు మరియు కామన్ సర్వీస్ సెంటర్ సూర్యాపేట జిల్లా మేనేజర్ టీమ్ శ్రీ చరణ్ మాట్లాడుతూ ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు కామన్ సర్వీస్ సెంటర్స్ ద్వారా టాటా ఏఐఏ లో లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు అందుబాటులో ఉన్నందున ప్రజలు వినియోగించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సియస్సి కేంద్రం నిర్వాహకులు కూరపాటి యుగంధర్, మోదాల రవి, నాగమ్మ, సుజాత, ఆది లక్ష్మి, అంజయ్య పాల్గొన్నారు.



# మృతుడికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండలంలోని సన్నూరు గ్రామ బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పోతుల కొమురుమళ్ళు కుమారుడు మురళి (పండు) శుక్రవారం రాత్రి మరణించగా వారి పార్థివ దేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి

రాయపర్తి అక్షిత ప్రతినిధి

తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత చికిత్సను అందించడంతో పాటు వివిధ కారణాల చేత ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం చేస్తుందని ఈ క్రమంలో రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆదివారం రోజు ఉదయం 8:45 గంటలకు ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాల యంలో అందించనున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు వివిధ గ్రామాల పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణానికి పూర్తి సహకారం

## పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ..

## జర్నలిస్టు ఇళ్ల నిర్మాణం కోసం మరో 1 ఎకరా స్థలం మంజూరీ కోసం ప్రయత్నం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**





తెలంగాణ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని శనివారం శేరిలింగంపల్లి మండల జర్నలిస్టులు కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ టి. యూ. డబ్ల్యూ. జె ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులతో కలిసి ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు తమ ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే గాంధీ సహకారంతో గతంలో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో కేటాయించిన 1 ఎకరం స్థలంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, ఈ స్థలం పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో మరో 1ఎకరా స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం మంజూరీ చేసే విధంగా ఎమ్మెల్యే గాంధీ చొరవ తీసుకోవాలని కోరారు. టి.యూ. డబ్ల్యు. జె రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో సమావేశమై ఇళ్ల నిర్మాణంపై చర్చించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా శేరిలింగంపల్లిలో జర్నలిస్టులుగా పనిచేస్తూ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎమ్మెల్యే గాంధీ సహకారంతో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో 1 ఎకరం భూమిని ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. జర్నలిస్టులకు కేటాయించిన భూమిలో ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా గతంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, భూమి కేటాయింపులో ముందుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీ ఇళ్ల నిర్మాణంలో సైతం సహకరించాలని కోరారు. శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో ఉన్న మరో 1 ఎకరా స్థలాన్ని మంజూరు చేయించే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చందానగర్ లో కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని తెలిపారు. చందానగర్ సర్వే నెంబర్ 152లో 1 ఎకరా స్థలం మంజూరు కోసం తాను గతంలో హామీ ఇచ్చానని, సదరు స్థలం జర్నలిస్టుల హౌసింగ్ కోసం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. శేరిలింగంపల్లి మండల జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు తాను జర్నలిస్టులకు అండగా ఉంటానని, సమిష్టి కృషితో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుందామని అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జర్నలిస్టు నాయకులు జగన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, అశోక్, వినయ్ కుమార్, బేగ్, కిషోర్ లతో పాటు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, మండల పరిధిలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

నవంబరు 10,11 తేదీలలో వలిగొండ మండల కేంద్రంలో రెండు రోజుల పాటు జరిగే భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) యాదాద్రి భువనగిరి జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ రామన్నపేట మండల కేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపిపి నాగటి ఉపేందర్,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మెట్టు శ్రవణ్ లు మాట్లాడుతూ ప్రస్తుతం యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఉపాధి, ఉద్యోగపై వైఫల్యాల గురుంచి మహాసభలలో చర్చించి భవిష్యత్తు యువజన పోరాటాలకు శ్రీకారం చుట్టడానికి దానికోసం దోహదపడతాయని కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగ భృతి రూ. 4016/-లు ఇస్తామని నిరుద్యోగ యువతను మోసం చేశాయని విద్యా, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నిరుద్యోగాన్ని తగ్గించడంలో పూర్తిగా విఫలం అయ్యాయని ఎన్నికల మ్యానిఫేస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే బిజెపి,కాంగ్రెస్ లకు పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు శానగొండ రాము మండల నాయకులు మునుకుంట్ల లెనిన్,కూరెళ్ళ వినయ్ చారి,గుండాల సుందర్,మేడి గణేష్, గట్టు జ్యోతిబసు, కూనూరు నరేష్ పాల్గొన్నారు.

# మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ సమక్షంలో టీయూడబ్ల్యూజే లో చేరిన సీనియర్ జర్నలిస్టులు

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ సమక్షంలో శేరిలింగంపల్లి కి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టు టియుడబ్ల్యూజేలో చేరారు. టిఎస్ యుడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కె. శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్ లు మరికొందరు జర్నలిస్టులతో కలిసి టియుడబ్ల్యూజేలో చేరారు. నూతనంగా యూనియన్ లో చేరిన వారిని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ లు కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందని అల్లం నారాయణ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, జర్నలిస్టులు శశిధర్ శాస్త్రి, మహేష్ కుమార్ చారి తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడు నారాయణపురం మండలాలకు పల్లె వెలుగు బస్సులు పునరుద్ధరించాలి

## బండ శ్రీశైలం సిపిఎం జిల్లా నాయకులు

మునుగోడు, అక్షిత ప్రతినిధి:

గతంలో నడిచిన ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులను తిరిగి పునరుద్ధరించి యధావిధిగా గ్రామీణ ప్రాంతాలకు నడిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం కోరారు. శనివారం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజశేఖర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ గతంలో 1మునుగోడు పలివెల దిల్సుఖ్నగర్ బస్సు గుజ్జ గ్రామపంచాయతీ వరకు పోయే బస్సు రద్దు చేశారు, 2 నల్గొండ పులిపలుపుల వయా మునుగోడు ఊకోండి వరకు 3 మునుగోడు చెల్లేడు గట్టుపల్ వరకు వెళ్లే బస్సు 4 మునుగోడు మాల్ శివన్న గూడెం మీదుగా వెళ్లే మరొక బస్సు 5 మునుగోడు కల్వకుంట్ల వరకు మరొక బస్సు నార్కట్పల్లి డిపో బస్సు వయా చౌటుప్పల్ రాత్రి గుజ్జ బస చేసే బస్సు సుమారు ఆరు బస్సులను ఈ మధ్యకాలంలో నిలిపివేయడం జరిగిందని తెలిపారు. దీనితో ప్రజలు చేనేత చేతివృత్తుల వారు చిరు వ్యాపారులు హైదరాబాదుకుపోయి జీవనోపాధి పొందే నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు విద్యార్థులు ఇంటర్ డిగ్రీ పిజి చదువుల కోసం జిల్లా కేంద్రానికి వచ్చేవారికి తీవ్ర ఆటంకం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారులు తక్షణం తర్వాత తీసుకొని ఆగిపోయిన పల్లె వెలుగు బస్సులను పునరుద్ధరించి చిరు వ్యాపారులను విద్యార్థులను చేతివృత్తుల వారిని ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, పిఎసిఎస్ చైర్మన్ దోడ యాదవ రెడ్డి, మునుగోడు మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల నాయకులు మిర్యాల భరత్, వరికుప్పల ముత్యాలు, కర్నాటి సుధాకర్, పగిళ్ల మధు, కొత్తపల్లి నరసింహ, కర్నాటి వెంకటేశ్వర్లు, చాడ నరసింహ, పెద్దగోని నరసింహ, ఒంటెపాక అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# నిధులు కేటాయించి కమ్యూనిటీ భవనాన్ని ఉపయోగం లోకి తేరు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

నడిగూడెం మండల పరిధిలోని కాగితా రామచంద్రపురం గ్రామంలో పదేళ్ల కిందట నిర్మించిన ఎస్సి కమ్యూనిటీ హాల్ పనులు అసంపూర్తిగా కావడంతో నాటి నుండి నేటి వరకు ఆ భవనం నిరుపయోగంగానే మీగిలి %శీ%ది. ఆ సమయంలో కేటాయించిన నిధులు స్లాబ్ వరకే సరిపోగా అంతర్గత , విద్యుత్ వంటి పనులు అలాగే మిగిలిపోయాయి. దింతో ఆ భవనం ప్రజలకు ఉపయోగ పడకుండా ఉంది. మిగిలి పోయిన పనులకు ప్రభుత్వం నిధులు కేటాయించి పనులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువస్తే గ్రామంలోని యువతకు లైబ్రరీ, కమ్యూనిటీ హాల్, నైపుణ్యాభివృద్ధి ని పెంచుకోవడంలో ఎంతగానో ఉపయోగపడుతుందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు , గ్రామ నాయకులు కలుగజేసుకొని కమ్యూనిటీ హాల్ భవనాన్ని పూర్తి స్థాయిలో నిర్మించి ఉపయోగంలోకి తీసుకురావాలని పలువురు గ్రామస్తులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.......

**కమ్యూనిటీ హాల్ ను అందుబాటులోకి తేవాలి....**



బాణాల తిరపయ్య...స్థానికుడు..

గ్రామంలో నిర్మించిన ఎస్సి కమ్యూనిటీ హాల్ పనులను పూర్తి చేయాలి. ఆ భవన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి. అందుబాటులోకి వస్తే ముఖ్యంగా యువత విద్యార్థులకు లైబ్రరీ గా ఉపయోగ పడుతుంది అని స్థానిక ప్రజలు ఆశా వ్యక్తం చేస్తున్నారు.

# సామాన్యుని వజ్రాయుధం సమాచార హక్కు చట్టం-2005 ..డా పాలడుగుల సురేందర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

స్వతంత్ర భారతదేశం లో ప్రతి పౌరునికి ప్రతి సామాన్యునికి ప్రభుత్వ సేవలు సంక్షేమం అభివృద్ధి అవినీతి నిర్మూలన కోసం జవాబుదారీతనంగా పనిచేసే ఏకైక ఆయుధం సమాచార హక్కు చట్టమ-2005 అని సామాజిక సేవకులు డాక్టర్ పాలడుగుల సురేందర్ అన్నారు.లోడి,ఎఫ్,ఎం,ఎం, సోషల్ సర్వీస్ సొసైటీ శిరి,రికార్డ్స్,స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యం లో ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్ బెంగళూర్ వారి సహకారం తో హనుమకొండ జిల్లా సుబేదారి ఆసుంత భవన్ లో మూడు రోజులపాటు ఏర్పాటుచేసిన కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన సురేందర్ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో మార్పులతో వచ్చిన చట్టాలలో ప్రతి సామాన్యునికి అందుబాటులో న్యాయం పొందేందుకు సమాచారం పొందేందుకు తమ హక్కులు సాధించేందుకు చట్టంగా రూపొందించబడి 2005 లో సమాచార చట్టంగా ముందుకొచ్చిన ఈ చట్టం ప్రతి సామాన్యునికి వజ్రాయుధంగా పనిచేస్తుందని తమ హక్కులు సాధించుకునేందుకు ప్రజాస్వామిక పద్ధతిలో ప్రభుత్వాలు ప్రభుత్వ సేవలు పొందడంలో తమ హక్కులు నిర్వీర్యమైతున్న క్రమంలో అనేక సంవత్సరాల పోరాటాల తర్వాత ప్రతి సామాన్యుడు తన హక్కులు తాను పొందేందుకు తన హక్కులను తెలుసుకునేందుకు ప్రభుత్వ సేవలు క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఇదొక గొప్ప వరమని దీనిని ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో తమ తమ స్థాయిల్లో చట్టం వాడుకొనుటకు పొందుటకు ప్రతి పౌరుడు భారతదేశంలో హక్కు కలిగి ఉన్నాడని సమాచారం పొంది తన హక్కులు సాధించుకునేందుకు చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో




ఎఫ్,ఎం,ఎం సోషల్ సర్వీస్ సొసైటీ ప్రాజెక్టు మేనేజర్ ఎర్రా శ్రీకాంత్,ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్ కో ఆర్డినేటర్ కరుణాకర్ రావు డాన్,బిస్కో నవజీవన్ డైరెక్టర్ ఫాదర్ ఖోషీ,అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్ కుమార్, రికార్డ్స్ డైరెక్టర్ సురేష్,శిరి డైరెక్టర్,డా,పరికీ సుధాకర్,కుమార్, లోడీ సంస్థ వీరబాబు,సుదర్శన్,అజయ్ 40 మంది పౌరులు తదితరులు



# నీతి నిజాయితీ విలువలకు నిలువుటద్దం అమర జీవి కామ్రేడ్ ఓంకార్..

## ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు కార్యదర్శి పి భాగ్యమ్మ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శనివారం రోజు మియాపూర్ స్టాలిన్ నగర్ ఎంసీపీ ఐ (యు ) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అమర జీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి 16 వర్ధంతి సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి భాగ్యమ్మ ఆయన ఫోటో కు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అక్టోబర్ 17 నుండి 31 వరకు జరుగు తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ శాసనసభ్యులు ఎంసీపీ ఐ (యు )నిర్మాత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ స్టాలిన్ నగర్ ఎంసీపీ ఐ (యు ) గ్రామ కమిటీ ఆధ్వర్యంలోజరిగిన వర్ధంతి సభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి భాగ్యమ్మ మాట్లాడుతూ నీతి నిజాయితీ విలువలకు ఆదర్శాలకు త్యాగాలకు నిలువెత్తు రూపం అమరజీవి అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ అని ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. భ్రష్టు పట్టిన రాజకీయాల్లో సిద్ధాంతాలకు విలువలకు తిలోదకాలు ఇచ్చి స్వార్థపూరిత ఆలోచనలతో పేద మధ్యతరగతి ప్రజలను దోచుకుంటూ ఇబ్బందుల గురిచేస్తున్న పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ఓట్లు సీట్లు అధికారం లక్ష్యంగా కాకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎర్రజెండా కార్యకర్తలు మొక్కవోని దీక్షతో అనేక ఆటుపోట్లు నిర్బంధాలు ఎదురైన నిలబడి ముందుకు సాగుతున్నారు అంటే అందుకు స్ఫూర్తి కామ్రేడ్ ఓంకారెనని వారి త్యాగనిరతి ఎంతో ఆదర్శమని ఆ దిశలో కష్టజీవుల రాజ్యం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరాటంకంగా ముందుకు సాగుతామని తెలిపారు. వర్తమాన రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అంశంపై మాట్లాడుతూ ఒకే మతం అంటూ భిన్నత్వంలో ఏకత్వం లౌకిక విలువలను మంటగల్పుతున్నారని రాజ్యాంగంలో సామాజిక తరగతులకు అంబేద్కర్ కల్పించిన హక్కులను అమలు చేయకుండానే అడ్డుకుంటున్నారని అన్నారు మార్క్సిస్సం దోపిడిని వ్యతిరేకిస్తే అంబేద్కర్ ఆలోచన విధానం నీతి నిజాయితీ విలువలకు నిలువటం అని అన్నారు ఈ కార్యక్రమానికి పార్టీ గ్రామ కమిటీ సభ్యురాలు మైదం శెట్టి రాణి అధ్యక్షత వహించగా పార్టీ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శిమైదం శెట్టి రమేష్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్ర దానయ్య, మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, గ్రామ కమిటీ సభ్యులు డి శ్రీనివాసులు, కిషన్,దార లక్ష్మి,చెన్నమ్మ,రాములు, రత్నం, బస్తి వాసులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ లక్కీ డ్రా ధమాకా మోసం స్కీముల పేరుతో స్కాములు

## ఉచితంగా వచ్చిన స్కూటర్ కి సగం డబ్బులు కట్టాలంటున్న వైనం

## బట్టల వ్యాపారం పేరుతో స్కూటర్ల వ్యాపారానికి తెరలేపిన సీఎంఆర్







**సూర్యాపేట అక్షిత బ్యూరో**

జిల్లా కేంద్రంలో చిన్న చిన్న బట్టల దుకాణాల వ్యాపారాన్ని మంటగలిపి బడా కార్పొరేట్ సంస్థగా సూర్యాపేటలో సీఎంఆర్ షాపింగ్ మాల్ పండుగల పేరుతో లక్కీ డ్రా లు అంటూ వినియోగదారులకు కుచ్చుటోపి పెట్టుతున్న సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆలస్యంగా వెలుగు చూసింది. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గత కొంతకాలంగా నిర్వహిస్తున్న సీఎంఆర్ షాపింగ్ మాల్ పట్టణంలో బట్టల వ్యాపారాన్ని పెంచుకునేందుకు వినియోగదారులకు అనేక రకాల స్కీముల ను ప్రవేశ పెడుతూ స్కాముల కు పాల్పడుతుంది. ఇటీవల దసరా దీపావళి పండుగల పేరుతో లక్కీ డ్రా లు అంటూ మోటర్ సైకిల్లు, కార్లను వినియోగదారులకు ఆశ చూపింది. ఈ కోవలో పలువురు వినియోగదారులు మోసపోయి బజారున పడుతున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పబ్బ సౌమ్య పండుగ సమయంలో షాపింగ్ చేసి పదివేల రూపాయలు కొనుగోలు చేయగా మూడు కూపన్లను నిర్వాహకులు ఇవ్వడం జరిగింది. ఈ మూడు కూపన్ల లో ఒక కూపన్ లక్కీ డ్రాలో స్కూటీ గెలుచుకోగా షాపింగ్ మాల్ నిర్వాహకులు హంగామా చేసి వారికి తాళాలు ఇచ్చినట్టు ఫోటోలు దిగి పోజులు ఇచ్చారు. తర్వాత స్కూటీని అడిగితే ఓ 20000 కట్టండి స్కూటీ ఇస్తామని చెప్పగా వినియోగదారులు 20వేల రూపాయలను డిడి రూపంలో షాపింగ్ మాల్వారికి చెల్లించడం జరిగింది. అనంతరం షోరూం కు వెళ్లి స్కూటీ తీసుకోవాలని చెప్పడంతో వారు షోరూం కు వెళ్లగా అక్కడ మరో 26,000 కట్టాలని చెప్పడంతో ఆశ్చర్యపోయారు. ఇదేమిటని సిఎంఆర్ షాపింగ్ మాల్ నిర్వాహకులను ప్రశ్నిస్తే బైక్ ధర లో సగం మీరే చెల్లించాల్సి ఉంటుందని నిబంధనలో ఉందని అది మీరు చూసుకోవాలని అది చూసుకోకపోవడం మీ పొరపాటే అని చెప్పడం జరిగింది. దీంతో బాధితులు శుక్రవారం రాత్రి షాపింగ్ మాల్ ముందు ఆందోళన నిర్వహించి సగం డబ్బులు మాతో కట్టించుకుంటే ఇక మీరు లక్కీ డ్రాలో మాకు స్కూటర్ ఇచ్చినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. సీఎంఆర్ షాపింగ్ మాల్ నిర్వాహకులు బట్టల అమ్మకాల పేరుతో బైకుల వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. బైకుల పేరుతో నిరుపేదలను మోసం చేస్తూ లక్కీ డ్రాలో వచ్చిన బైకులను డబ్బులు కడితేనే ఇస్తామని ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. బైకు ధరలు సగం డబ్బులు మేమే కడితే ఇక మీరు బైకు ఇచ్చింది ఏముందని ఇలా డబ్బులు కట్టాల్సి ఉంటుందని ముందుగా షాపింగ్ మాల్ నిర్వాహకులు మాకు చెప్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో చిన్నచిన్న బట్టల వ్యాపారులు, గణేష్ బొమ్మల వద్ద సైతం స్కూటర్లు లక్కీ ద్వారా అందజేశారని వారు ఎప్పుడు ఇలా వసూలు చేయలేదన్నారు. వచ్చేరాని స్కీములు పెట్టి మహిళలను మోసం చేసే ఆలోచనలకు సీఎంఆర్ షాపింగ్ మాల్ స్వస్తి చెప్పాలని లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ విషయమై వినియోగదారుల పోరాన్ని ఆశ్రయించి ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు పబ్బ పవన్ సౌమ్య దంపతులు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్‌లో కష్టపడే ప్రతి కార్యకర్తకు అవకాశాలు వస్తాయి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

బ్రిటీష్ వలస పాలన నుండి స్వాతంత్ర్యం కోసం భారతదేశం చేసిన పోరాటంలో అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ముఖ్యమైన పాత్ర పోషించింది. అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదల్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు అన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తల సర్వసభ్య సమావేశం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులు గా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు హాజరు అయ్యారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గ సభ్యుల నియామకాలు మరియు నవంబర్ 20న గాంధీభవన్లో జరగబోయే అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ శతాబ్ది ఉత్సవాల గురించి ఇతర అంశాలు చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఇంచార్జ్ మంఖాల దాసు తో కలిసి మాట్లాడారు. బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ సేవాదళ్ ను పటిష్టం చేయాలన్నారు. టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ సూచన మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాడు అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రధాన మలుపుకు నాంది పలికింది అన్నారు. నాడు బ్రిటిష్ పాలకుల దుష్ట పాలన విముక్తి కోసం అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఉద్యమం చేస్తేనేడు రాహుల్ గాంధీ బీజేపీ ముక్త భారత్ కోసం భారత్ జోడో న్యాయ యాత్ర చేస్తున్నారు అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మరియు ఇతర మంత్రి వర్యులు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన మొదలుపెట్టిన పది నెలల్లోనే ఎన్నో



అద్భుతాలు చేశారన్నారు ఒకవైపు అభివృద్ధి ఒకవైపు సంక్షేమం చేస్తూనే నిరుద్యోగాలకు ఉద్యోగ కల్పన విద్యార్థులకు నాణ్యమైన విద్య ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ముఖ్యమంత్రి నిరంతరం శ్రమిస్తున్నారు అన్నారు. మూసి ప్రక్షాళన ఫోర్త్ సిటీ హైడ్రాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి దయాకర్ రావుమరియు పాలేరు నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మధిర నియోజకవర్గ అధ్యక్షులు సుబ్బారావు సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు నగేష్ వైరా నియోజకవర్గ అధ్యక్షులు బౌసింగ్ మరియు మున్నా పాషా బడే మియా గారు జానీ ఎస్.కె గౌస్ అహ్మద్ అబ్దుల్ ఆహాద్ వసీం ముజాహిద్ సీనియర్ నాయకులు జహీర్ గంగా బాబురావు శ్రీను ఎస్ కే జానీ శివరాం రుక్లోద్దీన్ గారు బాలు రాజ్యం ముజాహిద్ గారు ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు సేవాదళ్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదు-కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తమ తప్పులను కాంగ్రెస్ పార్టీ పైకి నెట్టే యత్నం డిస్కమ్ ల చార్జీల పెంపు ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలంటూ ఈఆర్సీకి మాజీ మంత్రులు కేటీఆర్ జగదీశ్ రెడ్డి ఫిర్యాదు చేశారు. దీంతో వీరి హయాంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో 14 శాతం మేర కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై రూ. 5,596 కోట్ల భారం మోపిన విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులు గుర్తు చేసారు. డొమెస్టిక్ కేటగిరికి 50 పైసలు ఇతర కేటగిరీలకు (1) రూపాయి చొప్పున భారం మోపడమే కాక కస్టమర్ చార్జీలు కూడా భారీగా పెంచారని చెబుతున్నారు. 50యూనిట్లలోపేదల పైనా కరుణ చూపలేదని యూనిట్ కి రూ. 1.45 నుంచి రూ. 1.95 వరకు పెంచి 40లక్షల మంది పేదలపై అప్పటి బీఆర్ఎస్ సర్కార్ భారం మోపిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. 51-100 యూనిట్లలోపు వినియోగానికి యూనిట్ చార్జీలను రూ. 2.60 నుంచి రూ. 3,106, 101-200 యూనిట్ల వినియోగానికి రూ. 4.30 నుంచి రూ. 4.80కు పెంచారని కమర్షియల్ ఇండస్ట్రియల్ కు యూనిట్ కు రూ. 1 పెంచారని గుర్తు చేస్తున్నారు. ఇలా బాకీలు చెల్లించకుండా చార్జీలు పెంచినవాళ్లే ఇప్పుడు కేవలం ప్రతిపాదనలు కాంగ్రెస్ సర్కార్ మీద గగ్గోలు పెడుతున్న తీరుపై విద్యుత్ శాఖ వర్గాల విషమయం వ్యక్తం అవుతుందన్నారు.



# హైకోర్టు న్యాయమూర్తి భీంపాక నగేష్ కలిసిన బొబ్బిళ్ళపాటి బాబురావు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా మధిర లో రెండు కోర్టుల భవన నిర్మాణ భూమి పూజా కార్యక్రమానికి మధిర విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి బీంపాక నగేష్ ని మధిర పట్టణం లో కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు బొబ్బిళ్ళ పాటి బాబురావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇనపనూరి రూబేను ప్రతీప్ ఊట్కూరి రత్నాకర్ రావు బలవంతపు కనకరత్నం పాల్గొన్నారు.

# బీజెపి ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చెయ్యాలి - గంగాడి కృష్ణా రెడ్డి

**కమలాపూర్ అక్షిత ప్రతినిధి ( అక్టోబర్ 26 )**

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో ఉప్పల్ పల్లి,ఉప్పల్,కమలాపూర్, గూడూరు, శ్రీరాములపల్లి, మదన్నపేట్, శనిగరం,మర్రిపల్లిగూడెం గ్రామాల్లో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించామని ఆయన అన్నారు. కమలాపూర్ మండలం ముందుండాలని , దేశంలోనే భారతీయ జనతా పార్టీ అత్యధికంగా సభ్యత్వాలు కలిగిన పార్టీ అని ఆయన గుర్తు చేశారు. కమలాపూర్ మండలంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి కమలాపూర్ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్ మరియు నరేడ్ల ప్రవీణ్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల బలోపేతానికి ఇందిరా మహిళా శక్తి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

పట్టణ పేదరిక నిర్మూలన కోసం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక గ్రూపులను బలోపేతం చేసి స్వయం ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మెప్మా స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ ప్రసన్నకుమార్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని నయా నగర్ లో శ్రీరామ్ నగర్ ఎస్ ఎల్ ఎఫ్..1 సమాఖ్యలోని సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వగృహ హెూం ఫుడ్స్ తయారీని వారు పరిశీలించి మాట్లాడారు. స్వయం ఉపాధి పొందే మహిళా సంఘాలకు శ్రీనిధి నుండి నాలుగు లక్షలు బ్యాంకు నుండి ఆరు లక్షలు రుణాలను సమకూర్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వ్యక్తిగతంగా సంఘాల పరంగా ఉపాధి కల్పించేందుకు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ కాసం రేణుక, సి ఓ సాయి కృష్ణ సిఎల్ఆర్పిలు అమరబోయిన రాణి, కాంపాటి విజయ రాణి కంప్యూటర్ ఆపరేటర్ జ్యోతి, ఆర్పి మమత మెప్మా సిబ్బంది శ్రీరామ్ నగర్ ఎస్ ఎల్ ఎఫ్ 1 మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి మరో ముగ్గురి ప్రాణాలు కాపాడుదాం

## -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్, అక్షిత బ్యూరో:**

రక్తదానం చేసి మరో ముగ్గురి ప్రాణాలు కాపాడగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకోని వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం ప్రారంభించారు. ఆర్మ్డ్ రిజర్వ్ ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో యం.జి.యం రక్తనిధి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరానికి ఆర్మ్డ్ రిజర్వ్, ట్రాఫిక్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ వ్యక్తిగతంగా కలుసుకోని అభినందించడంతో పాటు వారికి పండ్లు, సర్టిఫికేట్లను అందజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాదు సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో వుంటారని, ముఖ్యంగా రక్తదానంపై వున్న ఆపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి రవీందర్ , అదనపు డిసిపిలు సురేష్ కుమార్, ఏసీపీలు అనంతయ్య, సురేంద్ర, సత్యనారాయణ, ఆర్.ఐలు శ్రీధర్, చంద్రశేకర్, శ్రీనివాస్,స్పర్జన్, రాజ్ ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, రామకృష్ణ ,ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్ యం.జి.యం రక్తనిధి డాక్టర్ ఆశతో పాటు పోలీస్ యూనిట్ వైద్యులు, ఇతర పోలీస్, సిబ్బంది పాల్గోన్నారు.

# కోమటిరెడ్డి నిరంతరం కృషి వల్లే బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పూర్తి

## కోమటిరెడ్డి అభిమానులు తలచుకుంటే జిల్లాలో అడుగు పెట్టలేరు..

**నల్గొండ అక్షిత బ్యూరో**





నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అనుచరులు తలచుకుంటే సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ జిల్లాలో అడుగుపెట్టలేరని ఎమ్మెల్యే వేముల వీరేశం హెచ్చరించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆపదలో ఆదుకునే వ్యక్తి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచిది కాదన్నారు. వెంటనే గాదరి కిషోర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నార్కట్ పల్లి మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్లోకి నీటిని విడుదల చేసి కృష్ణ జలాలకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఈ విధంగా మాట్లాడారు. అధికారం పోయిందనే అక్కసుతోనే టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే బిక్కేరు వాగుపై చేయని పనులకు బిల్లులు తీసుకున్నడని త్వరలోనే ఆధారాలతో సహా బయట పెడతామన్నారు. రామన్నపేట మండలంలో అంబుజ సిమెంట్ కంపెనీకి భూములు ఇప్పించింది అప్పటి బీఆర్ఎస్ పార్టీ నాయకులని తెలిపారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ అఖిలపక్షం నుంచి తప్పుకొని ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారో తెలపాలి అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శకం నడుస్తుందని ఇక్కడ కొంతమందికి స్థానం లేదని పాతాళంలోకి కూరుకుపోయిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఇప్పటికే ప్రజలు తగిన బుద్ధి చెప్పిన విషయాన్ని పునరుద్ఘాటించారు. గతంలో ఈ నియోజకవర్గంలో కానీ జిల్లాలో కానీ చేసిన అభివృద్ధి పై బహిరంగ చర్చకు వచ్చేందుకు సిద్ధమా అంటూ సవాల్ చేశారు. అభివృద్ధిపై దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. తెల్ల బట్టలు వేసుకోకుండా బయటకు వెళ్తే మిమ్మల్ని ఎవరు గుర్తుపట్టారన్నారు. అదే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రెండు రాష్ట్రాల్లో ఎక్కడికి వెళ్లినా ఆయనను గుర్తిస్తారు అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. ఎంతో చరిష్మా కలిగిన నాయకుడు పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన వారికి తగిన బుద్ధి చెబుతామన్నారు. అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణలు కోరాలని డిమాండ్ చేశారు. ఈ బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కళ అని అదేవిధంగా ఇక్కడి రైతుల కలను నెరవేర్చిన మహా నాయకుడు అని కొనియాడారు. మొదటగా ఈ ప్రాజెక్టులో 60 శాతం నీటిని నింపి 50 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. నీటిని విడుదల చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో ఈ ప్రాజెక్టుపై నీటిని విడుదల చేయకుండా ఆలస్యం చేసిన వారు మళ్లీ దీనిపై కుట్రలు చేస్తున్నారన్నారు. ఇక్కడ అడ్డుకునేందుకు వస్తే వారికి ఇక్కడి రైతులే బుద్ధి చెబుతారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భక్తుల ఉషయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ సభ్యులు దూదిమెట్ల సత్తయ్య, మాజీ ఎంపీపీ పబ్బతి రెడ్డి వెంకట్ రెడ్డి, నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, జేరిపోతుల భరత్, సట్టు సత్తయ్య, ఎల్లందుల కిట్టు, గడుసు శశిధర్ రెడ్డి, రాధారపు బిక్షపతి, ఇడికుల్ల సంపత్, తదితర నాయకులు పాల్గొన్నారు.